


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

సోమవారం 26 జనవరి 2026

పేజీలు - 08


# వైభవంగా కడప రాయుని రథోత్సవం



## మాడవీధుల్లో రథంపై విహరించిన శ్రీవారు

## దర్శించి, తరించిన భక్తజనం

## గోవింద నామస్మరణతో మార్మోగిన దేవుని కడప



**కడప రూరల్,మేజర్‌న్యూస్:** తిరుమల తొలి గడపగా ఖ్యాతి గాంచిన దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం స్వామివారి రథోత్సవానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. చక్రాల నుండి శిఖరం వరకు స్వామివారు ఊరేగు రథాన్ని పలు రకాల జాతి పుష్పాలతో ఎంతో సుందరంగా అలంకరించారు. వేద పండితులు అలంకార ప్రియుడైన గోవిందుడు తో పాటు శ్రీదేవి, భూదేవి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి, బంగారు ఆభరణాలు, సుగంధ భరిత సువాసన పుష్పమాలతో అలంకరించి, మంత్రోచ్ఛరణలతో రథంపై కొలువు తీర్చిన ఉత్సవమూర్తులకు అడ్డుతెర తొలగించి, హారతులు పట్టి, సతీ సమేత శ్రీనివాసుని భక్తజనానికి దర్శన భాగ్యం కల్పించారు. రథంపై ఆశీనులైన సతీసమేత గోవిందుని కనులారా దర్శించి, రెండు చేతులు పైకెత్తి స్వామివారిని నమస్కరిస్తూ భక్తులు ఈ జన్మకి ఇది చాలు అని తన్మయంతో మునిగి తేలారు. భక్తుల గోవింద నామాలతో, వేద పండితుల మంత్రోచ్చారణాలతో దేవుని కడప వైకుంఠాన్ని తలపించింది. రథంపై కిరీటిదారుడై మాడవీధుల్లో విహరిస్తున్న సతీ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని ఎన్నిసార్లు దర్శించుకున్న తనివి తీరదన్నట్లు భక్తులు భవనాలపై నుండి తనివి తీరా దర్శించుకుని, భక్తితో గోవింద, గోవిందా, వెంకటరమణ గోవిందా స్వామివారి నామాలు జపించడంతో మాడవీధులు స్వామివారి నామాలతో ప్రతిధ్వనించాయి. కదులుతున్న రథానికి ముక్కుబడులు చెల్లింపులపై భక్తులు రథచక్రాల కింద గుమ్మడికాయలు ఉంచి ముక్కులు తీర్చుకొని, ముక్కులు ముక్కుకున్నారు. ఇసుక వేస్తే నేల రావాలని విధంగా భక్తులు విచ్చేయడంతో మాడవీధులు కిక్కిరి సాయి. రథానికి ముందు, వెనుక వైపు కళాకారుల కోలాటం, చెక్కభజనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్ ద్వారా ఆలయంలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏడు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే ..మిగతా 2పేజీలో

# "సులభం" శుభం



## మదనపల్లెలో వేధిస్తున్న టాయిలెట్ల కొరత

## సులభ్ కాంప్లెక్సులే సరైన పరిష్కారం

## అభివృద్ధి కన్నా అసౌకర్యమే మిన్న

2లో

అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లెను ప్రకటించడం ఈ ప్రాంతానికి ఒక మంచి ఆరంభం. కొత్త జిల్లా అంటే కొత్త అవకాశాలు, కొత్త బాధ్యతలు. అయితే జిల్లా కేంద్రంగా మారిన వెంటనే అన్ని అభివృద్ధి పనులు పూర్తవ్వాలని ప్రజలు ఆశించడం లేదు. కార్యాలయాలు, భవనాలు, పరిపాలనా వ్యవస్థ క్రమంగా స్థిరపడుతాయని అందరికీ తెలుసు. కానీ జిల్లా కేంద్రానికి వచ్చే వారికి అవసరమయ్యే అత్యంత సులభమైన సదుపాయం బాత్రూం సౌకర్యం మాత్రం ఇప్పుడే కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సౌకర్యాలు సరిగా లేకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు మలమూత్రాదులను విసర్జించలేక మదనపడుతున్నారు.

# చేసింది మోసం ఆపై బెదిరింపులు

## కోర్టు ఉద్యోగి నిర్వాహకం

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** దేశంలో ఏదో మూల ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువత మోసపోతూనే ఉన్నారు. పలు రకాల పేర్లు చెప్పి వారికున్న వాక్చాతుర్యంతో నిరుద్యోగులను ఆకట్టుకుని అరచేతిలో వైకుంఠం చూపించి అడ్వాన్సుల పేరుతో వసూలు చేసుకోవడం ఆపై ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడం లేకపోతే బెదిరింపులకు దిగడం అలవాటయింది. బ్రహ్మంగారి మఠానికి చెందిన ఉద్యోగి కోర్టుల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పలువురు దగ్గర లక్షల్లో వసూలు చేసి తీరా అతని గురించి తెలుసుకొని డబ్బులు వెనక్కి ఇవ్వమంటే బెదిరింపులకు పాల్పడుతున్న వైనం బ్రహ్మంగారిమఠంలో జరుగుతుంది. బ్రహ్మంగారి మఠం మండలానికి చెందిన ఓ చిరుద్యోగి బద్వేల్ లో పొద్దుటూరు లో పనిచేస్తూ ప్రస్తుతం రాజంపేటలో పనిచేస్తున్నారు. కోర్టులో గుమస్తాగా ఉద్యోగం చేస్తున్న అతను బ్రహ్మంగారిమఠం మీ కోడూరు బద్వేలు పలు ప్రాంతాల్లో పదుల సంఖ్యలో నిరుద్యోగుల వద్ద ఒక్కో ఉద్యోగానికి లక్ష వంతెన అడ్వాన్సా తీసుకొని రెండేళ్లు అవుతుంది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు తాము ఇచ్చిన ఖుతీట వెనక్కు ఇవ్వాలని ఫోన్లు చేసిన ఫలితం ..మిగతా 4పేజీలో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
సోమవారం
26 జనవరి 2026

## శతాధిక వృద్ధురాలు చల్లపల్లి తులశమ్మకు సన్మానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రముఖ న్యాయవాది శ్యామ్ సుందర్ రెడ్డి నానమ్మ 106 సంవత్సరాల చల్లపల్లి తులశమ్మ ను సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరపున ప్రధాన కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మరియు ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి.డి.వరుణ్ కుమార్ రెడ్డి శాలువతో సన్మానించారు. ఎక్కువ సార్లు ఓటు వేసిన వ్యక్తిగా ఆమెను వారు అభినందించారు. ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ నవయువ ఓటర్లకు స్ఫూర్తి దాయకం మరియు అసలైన ప్రజా స్వామ్యానికి మూలస్తంభం చల్లపల్లి రామ తులశమ్మ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు కాపనపల్లె రమణ , హిందీ ఉపాధ్యాయులు గండికోట షేక్షావల్లి, దిద్దుకుంట వేమ నారాయణ, ఎన్నం కిరణ్, కిరణ్ భాష, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు తలరాతలు మార్చే వజ్రాయుధం

### ఎన్ఎస్ఎస్ యూనిట్




వై.వి.యు. పెండ్లిమర్రి. మేజర్‌న్యూస్ : ఓటు అర్హత కలిగిన ప్రతీ పౌరుడు ఎన్నికల్లో భాగస్వామ్యశీ పెంపొందింప చేసేటందుకు ప్రతి సంవత్సరము జనవరి 25వ, తేదీన నేషనల్ ఓటర్స్‌డేని జరుపుకుంటున్నాము. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వ విద్యాలయం జాతీయ సేవ పతకం యూనిట్ -9 ఆధ్వర్యంలో యూనివర్సిటీ హాస్టల్ అండ్ కాలేజీ పరిసరాల్లో మరియు దత్తత గ్రామమైన శివాజీ నగర్ గ్రామములో ప్రతి ఇంటికి వెళ్లి ఓటు యొక్క ఉపయోగము, దాని ఆవశ్యకతను వివరిస్తూ తలరాతలు మార్చే వజ్రాయుధశీ ఓటు అని,18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుటకు అర్హత ఉంటుందని, ఎన్నికలలో రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగ వద్దని, మీ ఓటు మీ, మీ పిల్లల భవిష్యత్తు అని గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కొత్తగా 18 సంవత్సరములు నిండిన యువతకు (https://voters.eci.gov.in lo form 6) ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ ఫిల్ చేసి వారికీ గుర్తింపు ఓటర్ కార్డు కొరకు దరఖాస్తు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ యూనిట్ -9 వాలంటీర్స్ పాల్గొన్నారు.

## వైభవంగా కడప రాయుని రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



భక్తులు ఈ ఏడు అన్నదాన కార్యక్రమాల తో పాటు మజ్జిగ, నీటి ప్యాకెట్లు, నీళ్ల బాటిళ్లు, పానకం దారి పొడుగునా భక్తులకు అందించి భక్తిని చాటుకున్నారు. సంబంధిత అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎటువంటిఇబ్బందులు, అసౌకర్యాలు కలుగకుండా ఆలయానికి అటు ఇటు వాహన రాకపోకలను నియంత్రించి, పర్యవేక్షించారు.

## కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టండి

### సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్




బద్వేల్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఆదివారం ఎన్డీఏ ప్రభుత్వం తీరును స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గ్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండును బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతు బద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయం.యంజిఎస్ఆర్ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని అన్నారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచుతారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తారన్నారు . మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధిబిల్లునుఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు.పార్లమెంటు సమావేశాలలో పార్లమెంట్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన గల మెప్పిన హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడం అప్రజస్వామికమని, కనీసం పార్లమెంట్ లో పార్లమెంట్ సభ్యులకు గౌరవం ఇవ్వకుండా రాష్ట్రపతి ఆమోదం తెలపటం చూస్తుంటే మోడీ ప్రభుత్వం రాష్ట్రపతిపై ఎంత ఒత్తిడి తెచ్చిందో అర్థమవుతుందని వారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ పిలుపులో భాగంగా బద్వేలు నియోజకవర్గం లోని 7 మండలాల్లో నేటి నుండి (సోమవారం) గ్రామాలల్లో పర్యటించి ఉధికార్మికులను చేతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై పోరాటాలు రూపొందిస్తామని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్ ఏరియా కమిటీ సభ్యులు , కే. బాబు , ఎం. విజయ రావు, జయరామరాజు ,రామరాజు,చంద్రపాల్, మహబూబ్ బాషా, నారాయణ, భాష, శివరాం , చెన్నయ్య, సలీం, బన్నీ, పోలయ్య, దైవ దానం, రమణ, నరసింహ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## "సులభం" శుభం



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా పబ్లిక్ టాయిలెట్ల సమస్యను ఆరోపణలతో కాకుండా పరిష్కారాలతో ఎదుర్కొన్న ఉదాహరణలు ఇప్పటికే ఉన్నాయి. వాటిలో "సులభ్ కాంప్లెక్స్" మోడల్ ఒక పరీక్షించబడిన మార్గంగా నిలిచింది. ఈ కాంప్లెక్స్‌లు వ్యాపార ఉద్దేశంతో కాకుండా ప్రజారోగ్యం, పరిశుభ్రత, మానవ గౌరవం అనే లక్ష్యాలతో పనిచేస్తాయి. స్థానిక సంస్థలు భూమి కేటాయించి, సులభ్ వంటి అనుభవం ఉన్న సంస్థలతో ఒప్పందం కుదిరితే నిర్మాణం, నిర్వహణ వ్యవస్థబద్ధంగా సాగుతుంది. వినియోగదారుల నుంచి వసూలు చేసే నామమాత్ర ఫీజు నిర్వహణ ఖర్చులకే పరిమితం అవుతుంది.మధ్యప్రదేశ్?లోని ఇండోర్ నగరం ఈ మోడల్‌కు స్పష్టమైన ఉదాహరణ. అక్కడ పబ్లిక్ టాయిలెట్లను సదుపాయాల ద్వారా ప్రోత్సహించారు. తాత్కాలిక ఏర్పాట్లతో ప్రారంభించి, క్రమంగా శాశ్వత కాంప్లెక్స్‌లుగా అభివృద్ధి చేశారు. స్వచ్ఛత ఒక బాధ్యతగా కాకుండా సౌకర్యంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి వంటి యాత్రా కేంద్రాల్లో, విజయవాడ బస్‌స్టాండ్ పరిసరాల్లో కూడా సులభ్ కాంప్లెక్స్‌లు లక్షలాది మందికి ఉపశమనంగా నిలుస్తున్నాయి. విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాల్లో మెట్రో స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాల సమూహాల వద్ద ఇదే మోడల్ విజయవంతంగా నడుస్తోంది. ఈ అన్ని ఉదాహరణల్లో ఒక విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం నేరుగా నిర్వహణ భారం మోసుకోవాల్సిన అవసరం లేదు. అనుభవం ఉన్న సంస్థలకు బాధ్యత అప్పగించి, పర్యవేక్షణ చేస్తే చాలు. ప్రజలకు శుభ్రమైన సదుపాయాలు లభిస్తాయి, పరిపాలనపై ఒత్తిడి తగ్గుతుంది, పట్టణ ప్రతిష్ఠ పెరుగుతుంది. ఈ నేపథ్యాన్ని మదనపల్లెకు అన్వయిస్తే, ఇక్కడ కూడా ఇదే మోడల్ సులభంగా అమలయ్యే పరిస్థితులు ఉన్నాయి. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత రోజూ వివిధ మండలాల నుంచి వచ్చే ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ గుమికూడే జనసంచారం, మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పబ్లిక్ టాయిలెట్ల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. శాశ్వత కలెక్టర్ కార్యాలయ భవనం పూర్తయ్యే వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు. తాత్కాలికంగానే అయినా సరే, బస్ స్టాండ్ పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల సమూహాలు, మార్కెట్ ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేయవచ్చు. ఇందుకు భారీ బడ్జెట్ అవసరం లేదు. సరైన ప్రదేశాల గుర్తింపు, మున్సిపాలిటీ, జిల్లా పరిపాలన సమన్వయం, అనుభవం ఉన్న సంస్థతో ఒప్పందం ఇవే చాలు. దేశంలోని అనేక పట్టణాలు ఇదే మార్గంలో ముందుకెళ్లాయి. అక్కడ ఇది రాజకీయ అంశంగా మారలేదు. ఒక సామాజిక పరిష్కారంగా మాత్రమే అమలైంది. మదనపల్లెలో మొదటి అడుగు ఎక్కడ వేయాలి అనే విషయంలో కూడా ఒక స్పష్టమైన దారి కనిపిస్తోంది. జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలు అత్యధికంగా చేరుకునే ప్రాంతంగా బస్ స్టాండ్ పరిసరాలు ముందుగా నిలుస్తాయి. తర్వాత కలెక్టర్ కార్యాలయం సహా జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉన్న ప్రాంతం కీలకమవుతుంది. అలాగే వారపు సంత, ప్రధాన మార్కెట్ ప్రాంతాలు మూడో ప్రాధాన్యతగా గుర్తించవచ్చు. ఈ మూడు చోట్ల తాత్కాలికంగా అయినా సులభ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేస్తే, సమస్యలో పెద్ద భాగం వెంటనే పరిష్కారమవుతుంది. మదనపల్లె కూడా ఈ దారిలో నడిస్తే, జిల్లా కేంద్రంగా ఇది ఒక మంచి ఉదాహరణగా నిలవచ్చు. ముందుగా టాయిలెట్లు ఏర్పాటు చేయడం ఒక చిన్న అడుగులా కనిపించవచ్చు. కానీ అదే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే, మహిళల గౌరవాన్ని నిలబెట్టే, ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచే పెద్ద నిర్ణయం అవుతుంది. అభివృద్ధి ఆలస్యం అయినా పర్లేదు. పరిపాలన క్రమంగా స్థిరపడినా సరే. కానీ జిల్లా కేంద్రానికి వచ్చే ప్రతి పౌరుడు కనీస గౌరవంతో తన అవసరాలు తీర్చుకునే అవకాశం కల్పించాలి.

### వెబ్ పోర్టల్‌లో ప్రపోజల్ పెట్టొచ్చు

సులభ్ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు సంప్రదింపు మార్గం కూడా స్పష్టంగానే ఉంది. జిల్లా పరిపాలన లేదా మున్సిపాలిటీలు పబ్లిక్ టాయిలెట్?ల ఏర్పాటుకు ఆసక్తి చూపితే, నేరుగా "సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్"ను సంప్రదించవచ్చు. దీనికోసం పెద్ద ప్రక్రియలు అవసరం లేదు. ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్?కు అనువైన స్థలాన్ని గుర్తించి, ఆ వివరాలతో అధికారిక ప్రతిపాదన పంపితే సరిపోతుంది. సులభ్ సంస్థ ఆ స్థలానికి తగ్గ డిజైన్, నిర్మాణ విధానం, నిర్వహణ మోడల్?ను సూచిస్తుంది. అవసరమైతే నిర్మాణం నుంచి రోజువారీ శుభ్రత వరకు మొత్తం నిర్వహణ బాధ్యతను కూడా తీసుకుంటుంది. ఈ వ్యవస్థ స్వయం పోషణ విధానంలో నడుస్తుంది కాబట్టి, ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పెద్దగా ఉండదు. నామమాత్ర ఫీజుతో నిర్వహణ ఖర్చులు పోగొట్టుకుంటూ, శుభ్రతను నిరంతరం నిలబెట్టడం ఈ మోడల్ ప్రత్యేకత. సులభ్ సంస్థకు న్యూఢిల్లీ కేంద్రంగా హెడ్ ఆఫీస్ ఉంది. రాష్ట్ర స్థాయి కో ఆర్డినేటర్ల ద్వారా కూడా నేరుగా సంప్రదింపులు జరిపేఅవకాశం ఉంటుంది. అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా తొలి కమ్యూ నికేషన్ ప్రారంభిస్తే, తదుపరి టెక్నికల్ చర్చలు, ఫీల్డ్ విజిట్?లు వేగంగా ముందుకు సాగుతాయి. ఇదంతా ఇప్పటికే దేశంలోని అనేక జిల్లా కేంద్రాలు అనుసరించిన పరీక్షిరబడిన విధానమే.



సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
26 జనవరి 2026

## ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం




కేవి పల్లి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కేవి పల్లిపట్టణంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాల నుండి ర్యాలీగా నినాదాలు చేపట్టి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రమాణం చేపట్టారు. విద్యార్థులు అధికారులు మానవహారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో బి.నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పలు కీలక విషయాలు వెల్లడించారు, భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న ఏర్పడింది. దీనికి గుర్తుగా 2011 నుండి ప్రతి ఏటా జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. ఓటర్లలో చైతన్యం నింపడం, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు రెవిన్యూ అధికారులు వీఆర్వో ఎర్రయ్య, వీఆర్వో నవీన్, ఆర్ ఐ వెంకటేష్, మరియు మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 27వ తేదీన బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు ఏఐటీయూసీ -- సీఐటీయూ సంపూర్ణ మద్దతు




రాజంపేట మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న బ్యాంక్ ఉద్యోగుల సమ్మెకు రాజంపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాలు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ వారు మద్దతు తెలిపారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగాన్ని బలహీనపరచే విధానాలు, ప్రైవేటీకరణ ప్రయత్నాలు, ఉద్యోగ భద్రతపై దాడులు, ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి సమస్యలపై బ్యాంక్ ఉద్యోగులు చేపట్టిన ఈ సమ్మె న్యాయసమ్మతమైన పోరాటమని సంఘాలు పేర్కొన్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి. ప్రజల డిపాజిట్లను రక్షించే ఈ రంగాన్ని ప్రైవేటు చేతుల్లోకి నెట్టే ప్రయత్నాలను కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్యోగులపై పెరుగుతున్న పని భారం, సరైన వేతన సవరణలు లేకపోవడం, పెన్షన్ మరియు సేవా నిబంధనల్లో ప్రతికూల మార్పులు చేయడం వంటి చర్యలు ఆమోదయోగ్యం కావని స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు. రమణ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధ ఓటర్లను సన్మానించిన కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, రామచంద్రయ్య




పుల్లంపేట, మేజర్ న్యూస్; పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి గ్రామపంచాయతీలో పోలింగ్ బూత్ నెంబర్ 207లో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు బి ఎల్ ఓ రామచంద్రయ్య కలసి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఓటు వేసి తమ యొక్క ఓటుహక్కును వినియోగించుకుంటున్నటువంటి వృద్ధులను సన్మానించడం జరిగింది.అనంతరం అక్కడికి విచ్చేసినటువంటి నూతన ఓటర్లతో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఓటు అంటే కేవలం ఒక వేలి ముద్ర మాత్రమే కాదని అది మన జీవితాల మీద ప్రభావం చూపే సంపూర్ణముద్ర అని, ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు ప్రతి ఒక్కరు ఆలోచించి ప్రజలకు, ప్రజల మనోభావాలకు, ప్రజల అవసరాలకు,ప్రజల కష్టసుఖాలులో భాగస్వామ్యం అయ్యే వారిని మాత్రమే ఎన్నుకొని ఓటు అనే ఒక ముద్రతో ఎదుటివారి గుండె జల్లుమనిపించాలని తెలియజేశారు.అలా కాకుండా అభ్యర్థులు పెట్టే ప్రలోభాలకు లొంగి వారికి ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు మన గుండెను మనమే బద్దలు కొట్టుకునేటట్లు చేస్తారని తెలియజేశారు. అంతేకాకుండా ఓటు లేని ఓటర్లను గుర్తించి ఓటు హక్కు కలిగించడానికి సహకరించాలని, అలాగే లేని ఓటర్లను ఓటర్ల లిస్టు నుండి వెంటనే తొలగించాలని బి.ఎల్.వో రామచంద్రయ్య ను కోరడమైనది. అందుకు వారు తప్పకుండా లేని ఓటర్లను తొలగించి అర్హులైన ఓట్లను జాబితాలో చేర్చుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధ ఓటర్లు, నూతన ఓటర్లు,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జనసేన సాయినాథ్



ములకలచెరువు, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గ పర్యటనకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు హెలిపాడ్ వద్ద కలిసి ఘన స్వాగతం పలికిన తంబళ్ళపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా ఏర్పాటు సహకరించినందుకు తంబళ్ళపల్లి నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాల తెలిపారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మరి ముఖ్యంగా తంబళ్ళపల్లి నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు రోడ్డు సౌకర్యం లేని కొన్ని గ్రామాలు కు రోడ్ల సౌకర్యం కల్పించాలని అధికారంలో ఉన్న ఎటువంటి అభివృద్ధి జరగని మా తంబళ్లపల్లి నియోజకవర్గన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అన్ని విధాల సహకారాలు అందించాలని , పరిశ్రమలు తంబళ్లపల్లె నియోజకవర్గంలో స్థాపించి యువతకు ఉద్యోగ కల్పన అందించాలని విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకు నీళ్లు అందివ్వడం హర్షనియం ఇదిలాగే ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు మార్కెట్ యార్డు దగ్గర్లో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కేంద్రాలను ఏర్పాటు చేసేదానికి ప్రభుత్వం సహకారం అందించాల్సిందిగా కోరారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని సాయినాథ్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్? ఉన్నత పాఠశాలలో 2007/08 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలోను, ప్రభుత్వ, ప్రయివేట్? రంగంలో స్థిరపడిన వారు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకుని,పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు.పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని వారు తెలిపారు.దాదాపు18 ఏళ్ళ తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం వారంతా ఏర్పాటు చేసుకున్నారు.అదే చదువులమ్మ ఒడిలో నేడు గుర్తుకొస్తున్నాయి...అంటూ ఆనంద భాష్పాలతో వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. క్లాస్? మేట్స్?, బెంచ్?మేట్స్?తో ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.ఆనాటి పూర్వ ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులులను ఘనంగా సత్కరించారు.తమ పట్ల చూపిన అభిమానానికి ఆ పూర్వ విద్యార్థులు నమస్కార వదనంతో సంస్కారం మేళవించి ఘనంగా సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా వారిని గౌరవించడం మనబాధ్యతగా భావించి సత్కరించామన్నారు..అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని సరదాగా గడిపారు.వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచి హోదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాల్లో ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు.గ్రూప్? ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల జగడం అనిల్, నాగేంద్ర, సునీల్, స్వాతి, హారిక, షరీఫా, శ్రీలక్ష్మి, రిజ్వానా, శ్వేత,వసంత, మధుశిని, మాధవి,సుబ్రహ్మణ్యం, భాస్కర,సద్దాం,శబ్రు,బి.భాస్కర తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముస్తాబైన మదనపల్లె




మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లిలో తొలిసారిగా జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది.బీటీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన తుది విడత పరేడ్ రిహార్సల్స్?ను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రదర్శించిన సాహస విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జనవరి 26న బీటీ కళాశాల పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏఆర్,సివిల్,ఉమెన్ పోలీస్ బలగాలు,ఎక్సైజ్ పోలీసులు,హోంగార్డ్స్,ఎన్సీసీ,స్కౌట్ విభాగాలు నుండి 10 ప్లాటూన్ లు రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం.పెద్దయ్య పరేడ్ కమాండరుగా నిర్వహించిన కవాత్ రిహార్సల్ ను జేసితో కలిసి జిల్లా ఎస్పీ పరిశీలించారు.రిహార్సల్స్?లో భాగంగా ముందుగా గౌరవ వందనం స్వీకరించి,జాతీయ పతాకం ఆవిష్కరించారు.అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్ ను కూడా పరిశీలించి కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు,మెళుకువలు సూచించారు.వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు,ప్రజానీకాని కి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో రెట్టించిన ఉత్సాహంతో కవాతు ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.వీటితోపాటు పోలీసులు ప్రదర్శించిన ప్రత్యేక విన్యాసాలు అందరినీ అబ్బురపరిచాయి.కళ్ళకు గంతలు కట్టుకుని అత్యంత వేగంగా అత్యాధునిక ఆయుధాలను విడదీయడం,తిరిగి అమర్చడం వంటి విన్యాసాలను పరిశీలించి సిబ్బంది నైపుణ్యాన్ని అభినందించారు.పోలీసు వజ్ర వాహనం,పోలీసు శక్తి బృందాల ప్రదర్శన,అల్లర్ల సమయంలో జనాన్ని ఎలా నియంత్రించాలి,ఆత్మరక్షణ ఎలా చేసుకోవాలనే అంశంపై పోలీసులు చేసిన 'మాబ్ ఆపరేషన్' డెమో ఆకట్టుకుంది. నేర పరిశోధనలో కీలకమైన డాగ్ స్క్వాడ్ విన్యాసాలు,గంభీరంగా సాగిన గుర్రపు స్వారీ ప్రదర్శనలు రేపటి వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకురానున్నాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,నూతన జిల్లా కేంద్రంలో జరుగుతున్న తొలి వేడుకలు కావడంతో ప్రజల్లో దేశభక్తి పెంపొందేలా,పోలీసు శాఖ ప్రతిష్ట పెరిగేలా ప్రదర్శన ఉండాలని పేర్కొన్నారు.మైదానానికి వచ్చే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమానికి విచ్చేసే ప్రముఖులు,ప్రజలు,విద్యార్థులకు తాగునీరు,గ్యాలరీ సీటింగ్,పార్కింగ్ విషయంలో ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అధికారులను అప్రమత్తం చేశారు.రెవెన్యూ,ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా లోటు రానీయకూడదని స్పష్టం చేశారు.పోలీసుల కవాతు,విన్యాసాలు దేశభద్రత పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాలని,నేటి వేడుకల్లో రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయండంటూ ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఎస్పి ఎస్.మహేంద్ర,ఆర్ఐ,సీఐలు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్లకు నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే పుట్టా




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం లో మినీ అంగన్వాడి వర్కర్లుగా పని పనిచేస్తూ పదోన్నతి పొందిన 24 మంది కార్యకర్తలకు నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని పదోన్నతి కల్పించడం జరిగింది 7000 రూపాయల నుండి 11,500 రూపాయల గౌరవ వేతనాన్ని తీసుకుంటారు. ప్రభుత్వం ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉండాలన్న ఉద్దేశంతో 5జి మొబైల్ ఫోన్లను కూడా అందజేయడం జరిగింది ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ప్రతి ఉద్యోగి తమ విధులను నిర్వర్తించాలి.శిక్షణలో ఉన్న పోలీసులు గౌరవ వేతనం సైతం 12 వేల రూపాయలకు ప్రభుత్వం పెంచింది..ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ఎంతో కృషి చేస్తోంది.గత ప్రభుత్వంలో అంగన్వాడీల వేతనాలు మూడు నాలుగు నెలలకు ఒక ఒకసారి ఖాతాలో ఒక నెల జీతం జమ అయ్యేది నేడు ఆ పరిస్థితి లేకుండా ప్రతినెల జీతం వారి ఖాతాల్లో ఒకటవ తేదీన నే జమ చేస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాపాడు సిడిపిఓ ముంతాజ్ బేగం.. మైదుకూరు సిడిపిఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీకు ఘన స్వాగతం




ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: స్థానిక ఏపీ ఎన్జీజివో హోమునకు రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు ఆదివారం మాజీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు విచ్చేయడం జరిగినది. ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జె.రామసుబ్బయ్య , సెక్రెటరీ ఈ ప్రమీల ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షులు మాట్లాడుతూ అశోక్ బాబు 2014 సంవత్సరంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సమయంలో రాష్ట్ర విభజన అయినప్పుడు అప్పటి ప్రభుత్వంతో చర్చలు జరిపి 43శాతం పిట్మెంటు అలాగే హెచ్ఆర్ఏ 20శాతం ఇప్పించడంలో క్రియాశీలకంగా రాష్ట్ర జేఏసీ తరపున ఉద్యోగులు తరపున చర్చలు జరిపి ఉద్యోగులకు కానుకగా ఇప్పించడమైందని గుర్తు చేశారు. ఇంతటి గొప్ప వ్యక్తికి సన్మానించడం ప్రొద్దుటూరు తాలూకా కార్యవర్గమునకు ఆనందంగా ఉన్నదని కొనియాడారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో సంఘం కి ఎప్పటికీ ఉద్యోగుల పక్షపాతి మరియు ఉద్యోగుల సంక్షేమం కొరకు పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరు ఉన్నా ఆ బాధ్యత నెరవేర్చాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా ట్రెజరర్ సి సదాశివయ్య , వైస్ ప్రెసిడెంట్ నాగార్జున,జాయింట్ సెక్రెటరీ నారాయణరాజు, సుబ్బరాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రభంజన్ రెడ్డి, ఓంకార్, నరసింహ,బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,వెటర్నరీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్లు నాగన్న, రాఘవ, లక్ష్మీ నారాయణ, దస్తగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రెడ్యం

### అన్నపురెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆదుకుంటామని భరోసా కల్పించిన రెడ్యం

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో చిన్నయ్య గారి పల్లెకు చెందిన వైయస్సార్ సిపి సీనియర్ నేత అన్నపురెడ్డి పురుషోత్తం రెడ్డి అన్న, మా బంధువు అన్నపురెడ్డి జనార్దన్ రెడ్డి(54) ప్రకాశం జిల్లా కనిగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం తెల్లవారుజామున మరణించారు. శనివారం సాయంత్రం చిన్నయ్య గారి పల్లెలో అంత్యక్రియలు జరిగాయి. అందుబాటులో లేని కారణంగా అంతక్రియలకు హాజరు కాని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆదివారం ఉదయం చిన్నయ్య గారి పల్లెలోని జనార్దన్ రెడ్డి స్వగృహంలో ఆయన సతీమణి అన్నపురెడ్డి ఉమాదేవి, కుమార్తె లహరి, కుమారుడు హేమంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారిని ఆదుకుంటామని రెడ్యం భరోసా కల్పించారు. జరిగిన సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, వైయస్సార్ సిపి మైదుకూరు మండల ప్రధాన కార్యదర్శి నేట్లపల్లె రామాంజనేయులు యాదవ్, వైయస్సార్ సిపి కాజీపేట మండల యువజన విభాగం అధ్యక్షుడు ముత్తూరు రమణ, యల్లంపల్లె మాజీ సర్పంచ్, వైయస్సార్



సిపి నేత మూలె సుబ్బారెడ్డి, వైయస్సార్ సిపి నేతలు అంకిరెడ్డి పల్లె ఓబుల్ రెడ్డి, అన్నపురెడ్డి తిమ్మయ్య గారి శివారెడ్డి, చీమల వెంకట రెడ్డి, అంకిరెడ్డి పల్లె సురేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా.శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం

### అభినందనలు తెలిపిన ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**వై.వి.యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ కణుసు శ్రీని వాస రావుకు అరుదైన గౌరవం లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ లోక్ భవన్ నిర్వహించే అధికారిక ఆతిథ్య కార్యక్రమంలో (ఎట్ హోం) పాల్గొనే అవకాశం దక్కింది. ప్లాంటేషన్, రక్తదానం, ఓటు అవగాహన, స్వచ్ఛ భారత్, వైద్య శిబిరాల నిర్వహణ, సామాజిక స్పృహను పెంచే కార్యక్రమాలు నిర్వహిం చారు. ఎట్ హోంనకు ఎంపిక కావడం పట్ల విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఏపీటీఎఫ్ 257 (2025-2027)కడప జిల్లా, రాష్ట్ర నూతన కార్యవర్గంఎన్నిక




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడప జిల్లా కార్యవర్గం ఎన్నిక ప్రొద్దుటూరు ఎన్జీవో కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శులుగా, స్టేట్ కౌన్సిలర్ గా,ఆడిట్ కమిటీ సభ్యులుగా పోరుమామిళ్ల రీజియన్ సభ్యులు సురేంద్రనాథ్రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బయ్య, క్రిష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాష్, అన్వర్ బాష ,భాస్కరరెడ్డి, వెంకటరామిరెడ్డి, రామభూపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఏపీటీఎఫ్ స్టేట్ పరిశీలకుడు పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.వీరికి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, స్టేట్ ఉపాధ్యక్షులు శ్యాంసుందరరెడ్డి, ఖాదర్ బాషా, శ్రీనివాసులరెడ్డి ఘనంగా పూలమాల, శాలువాలతో సన్మానము చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సత్తార్, చంద్ర, జాఫర్,రమణారెడ్డి, వెంకటసుబ్బయ్య, జగన్, క్రిష్ణా రెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీధర్ గౌడ్, మోహనరెడ్డి, బాలయ్య వెంకటరామిరెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

## కడప ఇస్తిమా లో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఉచిత రక్త నిర్ధారణ శిబిరం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కడప పట్టణం కొప్పర్తిలో జరుగుతున్న తబ్లిక్ ఇస్తిమాలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత రక్తానిధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి రక్తపరీక్ష చేసి బ్లడ్ గ్రూప్ తెలపడం, షిఫా ల్యాబ్ వారి సహకారంతో సుమారు 500 మందికి రక్త నిర్ధారణ గ్రూప్ చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం భాష, రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్, ప్రొద్దుటూరు అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫీ, సభ్యులు బిటెక్ భాష, జహీర్, ఫరాన్, షిఫా ల్యాబ్ సిబ్బంది అసద్, గౌస్, మహమ్మద్, ఎంపీజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చేసింది మోసం ఆపై బెదిరింపులు

(మొదటి పేజీ తరువాయి)

లేకపోయింది తిరిగి వారిపైనే ఇచ్చినప్పుడు తీసుకోవాలంటే బెదిరింపులకు పాల్పడుతున్నారు. బి కోడూరు మండలం అంకన్న గొడుగునూరు గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే నిరుద్యోగి ఔట్సోర్సింగ్ ఉద్యోగం అంటూ 2013 డిసెంబర్లో లక్ష రూపాయలు అడ్వాన్సా తీసుకున్నాడు వందల సార్లు ఫోన్ చేసినా అదో ఇదో అంటూ రెండేళ్లుగా కాలం వెళ్లబోతున్నారు ఫోన్లు చేస్తే ఇస్తాంలే ఇచ్చినప్పుడు తీసుకోమంటూ తమకు రాజకీయ అండ ఉందని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. నేడు రేపు పోలీసులకు సాక్షాదారాలతో ఫిర్యాదు చేయ నున్నట్లు లక్ష్మీదేవి మేజర్ న్యూస్ తో అన్నారు. ఇలాంటి వాని వదిలిపెడితే మరి కొంతమందికి మోసం చేస్తారని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తాము వదిలే సమస్య లేదని పేర్కొన్నారు. ఇద్దరు పేరు చెప్పని వ్యక్తులు అతని చేతులు తాము మోసపోయామని అతని నుంచి తమకు డబ్బులు వసూలు చేసి ఇవ్వాలని పేర్కొంటున్నారు

## ఓటర్ తీర్పు దేశ భవిష్యత్తు

### సీనియర్ ఓటర్లకు ఘన సన్మానం




**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యంలో ఓటర్ తీర్పు దేశ భవిష్యత్తుకు నాందిగా ఉంటుందని ఆదివారం కొట్టాల గ్రామంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు సీనియర్ వృద్ధా ఓటర్లను గ్రామ రెవెన్యూ అధికారి సరళ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు ఈదుల జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా శాలువాపూలమాలతో సన్మానం చేశారు ఓటు హక్కు పై అందరూ అవగాహన కలిగి ఉండాలని 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో బిఎల్ఓ వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఓటు మన హక్కు దువ్వూరులో అవగాహన ర్యాలీ

### తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దువ్వూరులో రెవిన్యూ, మండలంలోని అధికారుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆదివారం తహసీల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీనిర్వహించిన తహసీల్దార్ సంజీవరెడ్డి, సిబ్బంది, ప్రజలు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకోసం విధిగా నమోదు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యువత కాలేజీ విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మంచి నాయకున్ని ఎన్నుకోవడం




ద్వారా దేశ ప్రతిష్ట పెరగడమే కాకుండా తమ తలరాతలు మారుతాయని తెలిపారు. మండలంలో 100% ఓటర్ నమోదుకు కృషి చేస్తామని తెలిపిన అధికారులు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బిఎల్ఓలు, వీఆర్ఏలు, పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
26 జనవరి 2026

# గంగమ్మ తల్లి చల్లగా చూడమ్మా



సంబేపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయంలో ఆదివారం నల్ల గంగమ్మ తల్లి చల్లంగా చూడమ్మా అంటూ భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు మండల వాసులే కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయం దిన దినాభివృద్ధి చెందుతున్నడంతో భక్తుల సంఖ్య రోజురోజుకు అధికమవుతుంది గురు ఆదివారాలలో ఆలయానికి భక్తుల తాకిడి అధిక మవుతుంది ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలలో పంచిపెట్టారు.

## ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం



పెనగలూరు, మేజర్ న్యూస్ ; రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండల కేంద్రం లో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాల నుండి ర్యాలీగా నినాదాలు చేపట్టి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రమాణం చేపట్టారు. విద్యార్థులు, అధికారులు మానవహారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో అమరేశ్వరీ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న ఏర్పడింది. దీనికి గుర్తుగా 2011 నుండి ప్రతి ఏటా జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవం'గా జరుపుకుంటున్నామని, ఓటర్లలో చైతన్యం నింపడం, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు రెవిన్యూ అధికారులు , పలు శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కలిచెర్ల ప్రభాకర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు.కలిచెర్ల ప్రభాకర్ రెడ్డి 4వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పాపిరెడ్డి చెరువు వద్ద గల ఆయన స్మృతివనంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,కలిచెర్ల సుధాకర్ రెడ్డిలు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ప్రభాకర్ రెడ్డి ఓ మచ్చలేని నాయకుడిగా పేరుప్రఖ్యాతలు గడించారన్నారు.ఎమ్మెల్యేగా తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని,నిస్వార్థమైన రాజకీయ నాయకులలో ప్రభాకర్ రెడ్డి ఒకరని కొనియాడారు.నియోజకవర్గ ప్రజలు అప్పగా పిలుచుకొని ప్రభాకర్ రెడ్డి ప్రజల మధ్య లేకపోయినప్పటికీ ఆయన సేవలు చిరస్థాయిగా ఉండిపోతాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్,దేవిరెడ్డి పద్మజా రెడ్డి,సర్పంచులు కనకంటి విశ్వనాథరెడ్డి,విశ్వనాథ్,వైసిపి మండల అధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి,సగినాల కేశవ,సగినాల శ్రీకాంత్,వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రభాకర్ రెడ్డి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల అనుబంధం యూనివర్శిటీ అభివృద్ధికి ఎంతో కీలకం

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం అల్యూమిని మీట్ కార్యకమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల అనుబంధం సంస్థ అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు.అల్యూమిని విద్యార్థులు తమ ఉన్నత విద్య అనుభవాలు,ఉద్యోగ జీవిత ప్రయాణం,పరిశ్రమలోని అవకాశాలు మరియు సవాళ్లను పంచుకోవడం ద్వారా ప్రస్తుత విద్యార్థులు తమ సరైన కెరీర్ ఎంపిక చేసుకోవడంలో,అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడంలో మరియు ఇంటర్వ్యూలకు సిద్ధమవడంలో సహాయపడుతుందన్నారు. అనంతరం అల్యూమిని సమీర్ మరియు సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ అల్యూమిని నెట్‌వర్కింగ్ ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు,ఉద్యోగ అవకాశాలు అలాగే ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకోవాల్సిన సాంకేతిక మరియు సాఫ్ట్ స్కిల్స్ గురించి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2007 – 2024 వరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విద్యా అనుభవాలు,వృత్తి ప్రయాణంలో మధుర స్మృతులను పరస్పరం పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ రిలేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ,విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగాశ్వేత,అల్యూమిని కో – ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పునాది దశలోనే ఆగిపోయిన ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు

### పట్టించుకోని అధికారులు - గదులు లేక చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులు

సంబేపల్లి మేజర్ న్యూస్ : గత రెండు సంవత్సరాలుగా ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు పనులు దట్టించుకున్న గుత్తేదారు పిల్లర్ల వరకు పనులు చేసి ఆపేశాడు పలుమార్లు సంబంధిత ఉపాధ్యాయులు అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోవడంతో మిన్నకుండిపోయారు పాఠశాలలో 600 మంది విద్యార్థులకు పైగా చదువుకుంటున్నారు ఇక్కడ ఇంటర్ కళాశాల కూడా మంజూరు అయింది ఇంటర్ విద్యార్థులకు కావలసిన ల్యాబ్ సౌకర్యం కూడా సక్రమంగా లేదని విద్యార్థులు చెబుతున్నారు పాఠశాలలో అన్ని తరగతులకు గదులు లేకపోవడంతో కొన్ని తరగతులను ఉపాధ్యాయులు చెట్ల కింద చదివిస్తున్నారు ఈ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉంది ఉన్నత పాఠశాల ఉన్నాయి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కావలసిన గదులు మరుగుదొడ్లు కూడా లేవని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు దాంతో విద్యార్థులు చేసేదేమీ లేక చెట్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది రెండో విడత నాడు నేడు కింద పాఠశాలకు రూ 60 లక్షలు నిధులు కూడా మంజూరయ్యాయని ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ తెలిపారు ఆ నిధులు కూడా సంబంధిత గుత్తేదారు పనులు చేయనివ్వక పోవడంతో నిధులు తిరిగి వెనక్కి వెళ్ళిపోయాయని ప్రిన్సిపల్ చెప్పారు స్పందించి సంబంధిత గుత్తేదారు టెండర్ రద్దుచేసి నూతనంగా టెండర్లు వేసి పనులు చకచకా జరిగేలా చూడాలని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదించా**

పాఠశాల పనులు ముందుకు సాగడం లేదని సంబంధిత అధికారులకు తెలియజేశారు వారు పనులు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు అయినా ఇంతవరకు ముందుకు రావడం లేదు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో చాలీచాలని ప్రజలలో చదువులు చెప్పాలంటే ఇబ్బందిగా ఉంది నాడు నేడు కింద మంజూరైన రూ లక్షలు ఖర్చుచేసి ఉన్న కొన్ని గదులు పూర్తి అయ్యే అన్నారు పనులు చేయనీయకపోవడంతో నిధులు వెనక్కి పంపాల్సి వచ్చింది నూతన ప్రభుత్వమైన దృష్టి సారించి పనులు జరిగేలా చూడాలి.

**దిలీప్ కుమార్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సంబేపల్లి మండలం**



# ఆర్టీసీ సిబ్బందిపై అక్రమ కేసులు,వేధింపులు మానుకోవాలి

### - ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి - ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య డిమాండ్




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆర్టీసీ సిబ్బందిపై అక్రమ కేసులు,వేధింపులు మానుకోవాలని,ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య డిమాండ్ చేశారు.ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని సిఎస్ఐ జేసీఎం ఫంక్షన్ హాల్ నందు ఏపీపిటిడి ప్రథమ నిర్మాణ సభ సి.ఆనంద్ బాబు అధ్యక్షతన బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జి.వి.నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ప్రవేశ పెట్టిన స్త్రీశక్తి మహిళల ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి అమలుచేసిన ఈ పథకానికి అన్నివర్గాల ప్రజలలో మంచి పేరు వచ్చిందన్నారు.అరకొర పాత బస్సులతో అధిక పనిబారాలతో పని ఒత్తిడిలోకూడా ఆర్టీసీ సిబ్బంది నిబద్ధతగా పని చేస్తున్నారని ఇప్పుడున్న పరిస్థితులలో కనీసం 3 వేల కొత్త బస్సులు కొనుగోలు చేయాలని గత 5 సంవత్సరాల కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా రద్దుచేసిన పల్లెవెలుగు,ఎక్స్ ప్రెస్ సర్వీసులను పునరుద్దరించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.అలాగే డ్రైవర్,కండక్టర్,మెకానిక్ కేటగిరిలో ఉన్న సుమారు 8000 ఖాళీలలో నియామకాలు చేసి సంస్థను బలోపేతం చేస్తేనే ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యంతో పాటుగా ఆర్టీసీ ఉద్యోగులపై ప్రస్తుతం వున్న పనిభారాలు తగ్గించగలమన్నారు.స్త్రీశక్తి పథకము అమలు తరువాత ఆర్టీసీ సిబ్బందిపై విధినిర్వహణలో దాడులు చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించి శిక్షించాలని దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న మరో ముఖ్య అతిథి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆవుల ప్రభాకర్ మాట్లాడుచూ డిసెంబరులో సి.సి.యస్ సొసైటీకి జరిగే ఎన్నికల్లో మదనపల్లి జిల్లాలోని 5 డిపోలలో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న మదనపల్లి 1,2 డిపో గౌరవ అధ్యక్షులు యన్.నాగూర్ వల్లి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఎల్లవేళలా ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా జోనల్ అధ్యక్ష కార్యదర్శులు కె.కృష్ణ కుమార్,యన్.రాజశేఖర్ లు మాట్లాడుచూ జోన్లోని అన్ని కేటగిరిల సిబ్బంది పదోన్నతులు ఈ నెలలోపు ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుని కోరామన్నారు.అలాగే రిమూవల్,ఇంక్రిమెంట్ అప్పీల్స్ త్వరగా పరిష్కారం చేయాలన్నారు.యన్.విజయకుమార్,యస్.పి.బాబు మాట్లడుచూ ప్రభుత్వం ఇవ్వవలసిన పెండింగ్ డీఏ బకాయిలు,11వ పి.ఆర్.సి అరియర్స్ (24 నెలల బకాయిలను) వెంటనే ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాలని,ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించి వెంటనే 12వ పి.ఆర్.సి కమీషన్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ఎస్.ఆర్.బి.ఎస్ బకాయిలను 18 శాతం వడ్డీతోపాటు వెంటనే చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో జోనల్ కమిటీ సభ్యులు వి.టి.నాథ్, జి.సుబ్రమణ్యం, జిల్లా నాయకులు వి.యస్.అలి,కె.ఈశ్వర్ రెడ్డి, యం.యస్. వాసులు, బి.మధు, ఏ.సెల్వి,యం.చంద్రకళ,సి.సుగుణ,5 డిపోల అధ్యక్ష,కార్యదర్శులు,వర్కింగ్ ప్రెసిడెంట్లు,ట్రెజరర్లు,సి.సి.యస్ డెలిగేట్లు,గ్యారేజ్ అధ్యక్ష,కార్యదర్శులతో పాటుగా 300 మంది ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలు,మహిళలు,గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డిప్యూటీ జనరల్ సెక్రటరీల సమక్షంలో ఈయు అన్నమయ్య (మదనపల్లి) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులుగా సి.ఆనందబాబు,జిల్లా అధ్యక్షుడిగా యస్.ప్రసాద్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంటుగా కె.వి.రమణ,చీఫ్ వైస్ ప్రెసిడెంటుగా జి.వి.రమణ,జిల్లా కార్యదర్శిగా బి.సాంబశివారెడ్డి,కోశాధికారి గా జి.మధుసూదన్ వీరితో పాటు మరో 19 మంది కార్యవర్గ సభ్యులతో కమిటీని ఎన్నుకున్నారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
26 జనవరి 2026

## రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్‌గా మాచునూరు హరికృష్ణ



కడప టౌన్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ ఎస్సీ మోర్చా గా నగరంలోని ఎర్రముక్కపల్లి కి చెందిన మాచునూరు హరికృష్ణ నియమితులయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కు,రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ కు,బిజెపి పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో ఎల్లప్పుడు ఉంటానని చెప్పారు. భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. పార్టీలో అందరిని కలుపుకుని ముందుకు వెళతానని ఈ సంధర్భంగా తెలిపారు

## రథ సప్తమి సూర్య ప్రభవాహనంపై సౌమ్యనాథ స్వామి



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ సౌమ్య నాథ స్వామి ఆలయం నందు ఆదివారం రథ సప్తమి లో భాగంగా సౌమ్య నాథ స్వామి సూర్య ప్రభ వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామి వారిని ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు కొనసాగింది , మండల వాసులు కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు ఉదయం నుండి భారీ సంఖ్యలో అలయం నకు చేరుకున్నారు. భక్తులతో ఆలయం కిటకిట లాడింది. వచ్చిన భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారి దిలీప్ తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలి




కడప టౌన్, మేజర్ న్యూస్ : ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆఫీసును అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎదురూరు బాబు అధ్వర్యంలో ఆర్.ఎన్ రాజా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్సీ సంక్షేమ సంఘం వారు ఆది వారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్గొన్నారు. ఈ ఫౌండేషన్ గత చాల కాలం నుండి 9 మంది ఫ్రెండ్స్ కలసి చేస్తున్న సేవా కార్యక్రమాలు " అభినందనీయనన్నారు. గొప్ప స్థాయి సంపాదించడం కంటే కొంచెం సహాయం చేసే గుణం ఉంటే చాలు " అనే నినాదంతో ఫ్రెండ్స్ అందరు కలిసి తీసుకున్న నిర్ణయం హర్షనీయమని వారు కొనియాడారు. ఈ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరుపేదలకు, నిస్సహాయకలకు,నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకోవడానికి చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతకు మహిలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. చైతన్య సదస్సులు అలాగే నిరుపేదలకు అన్నదానం కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన సదస్సులు చేస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో అంబెద్కర్ విద్య కేంద్రాలు ఏర్పాటు చేసి 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్,ట్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేసి విద్యార్థులలో విద్యా విలువ ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే వ్యాపారవేత్తలు, మేధావులు,ఉద్యోగుల సహాయ సహకారాలతో నిరుద్యోగులకు ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు నైపుణ్య శిక్షణ సెంటర్ ఏర్పాటు చేసి వారిలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి కృషి చేస్తామని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కు మంచి మనసుతో సహాయం చేసే గుణం ఉన్న ప్రతి ఒక్కరు సహాకరించవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో కొట్టం సుబ్బారావు జిల్లా అధ్యక్షుడు, జగదీష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్,నాగార్జున రెడ్డి, వీరపు శేఖర్,గంగరాజు, భారత్,నాగేంద్ర,యం ఎల్,నరేష్ ఉపాధ్యక్షుడు,డి.చంద్రశేఖర్ సహా కార్యదర్శి,శ్రీరామ .శివ శంకర్ రావు ట్రెజరర్,డైరెక్టర్స్ బి.ఉపేంద్ర ,డి.శిరీష,వై. మహేశ్వరి,డి. అనుష, ఎస్. రాజు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలకు పోటెత్తిన భక్తులు

### కనుల పండుగగా శ్రీదేవి--భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు

### చెన్నూరు పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం -- శోభాయాత్ర

చెన్నూరు మేజర్ న్యూస్: రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరు మండల కేంద్రంలో వెలసిన వివిధ శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. చెన్నూరు ట్రంక్ రోడ్డుపై ఉన్న పురాతన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి (కోట్ల స్వామి) ఆలయంలో అర్చకులు తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు, పుష్పాలంకరణతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు విశేష పూజలు జరిగాయి. అనంతరం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు చెన్నూరు భక్త రామదాసు స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో గోవింద నామాలు, భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పలువురు కళ్యాణ దంపతులు ఆసీనులై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసింది. అనంతరం తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మూడు గంటల నుంచి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి శోభాయాత్ర (గ్రామోత్సవం) చెన్నూరు పురవీధుల గుండా కన్నుల పండుగగా సాగింది. కోలాటాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెన్నూరు కొత్త రోడ్డుకు సమీపంలోని సరస్వతి నగర్?లోని శ్రీ లక్ష్మీ



ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా రథసప్తమి సందర్భంగా తెల్లవారుజామున విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం గ్రామోత్సవంలో భజనలు, కోలాటాలు నిర్వహించారు. అదేవిధంగా చెన్నూరు కొత్త రోడ్డులోని అరుంధతి దళితవాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో,అలాగే చెన్నూరు మండలం శివాలపల్లి జింకలవంక సమీపంలోని శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ప్రత్యేక పూజలు,అలంకరణలు చేపట్టారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా చెన్నూరు అంతటా భక్తిశ్రద్ధలు వెల్లివిరిసిన వాతావరణం నెలకొంది.

## ఇప్పట్ల సమీపాన బొలెరో మరియు స్కూటర్ డికొన్న ఘటన



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామ పరిధిలోని భారతి పాలిమర్స్ కంపెనీ సమీపంలో ఆదివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో బోలెరో ఫోర్ వీల్ వాహనం మరియు టీవీఎస్ స్కూటర్ మధ్య రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో చంద్రశేఖర్ అనే వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి ఆయనకు ప్రాథమిక సహాయం అందించి, చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం కాగా, స్థానికులు రహదారి భద్రతపై మరింత జాగ్రత్త వహించాలని కోరుతున్నారు.

## ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం




వీరబల్లి మేజర్ న్యూస్ ; వీరబల్లి మండల కేంద్రం లో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా నినాదాలు చేపట్టి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రమాణం చేపట్టారు. విద్యార్థులు, అధికారులు మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కాజాభి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న ఏర్పడింది. దీనికి గుర్తుగా 2011 నుండి ప్రతి ఏటా జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవం'గా జరుపుకుంటున్నామని, ఓటర్లలో చైతన్యం నింపడం, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు రెవిన్యూ అధికారులు , పలు శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## వర్తమాన జీవితాల సంఘర్షణను చూపిన కథలు : ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉమామహేశ్వర్ రాసిన అహానికి ఆవల కథలు వర్తమాన జీవితాల సంఘర్షణను చూపిన కథలని వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయంలో కర్నూలుకు చెందిన జి. ఉమామహేశ్వర్ రాసిన అహానికి ఆవల కథల పుస్తకపరిచయ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జి.ఉమామహేశ్వర్ కథలు వాస్తవ జీవన చిత్రాలని, వర్తమాన జీవితాల సంఘర్షణను, ఆ జీవితాల్లో పెనవేసుకున్న వాస్తవ జీవన చిత్రాలను చిత్రించారన్నారు. పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక రంగం వల్ల మనుషుల మధ్య వేగం పెరగడంతో పాటు దూరం కూడా పెరిగిందని తెలిపారు. తద్వారా మనుషుల మధ్య అగాధాలు, అంతరాలు ఏర్పడ్డాయని వాటిని రచయిత అక్షరాలుగా మలిచారని నేటి సమాజానికి ఈ కథల ఆవశ్యకత ఎంతో అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ బాల సాహితీ రచయిత డా. ఎం హరికిషన్ మాట్లాడుతూ సుమారు మూడు దశాబ్దాలుగా రాయలసీమ జీవన వైవిధ్యాన్ని కథలుగా మలుస్తున్నారని సమాజంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు వడిసి పట్టుకొని వాటిని సాహిత్యంలోకి చొప్పిస్తున్న ఉమామహేశ్వర్ వర్తమాన రచయితలకు అందరికీ ఆదర్శమన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన డాక్టర్ తవ్వా వెంకటయ్య మానవుల మధ్య నేను అనే అహం దాటితేనే ఎదుటి వ్యక్తి బాగోగులు ఎదుటి వ్యక్తి జీవితం అర్థం అవుతుందని అందుకు సాక్ష్యంగా ఉమా మహేశ్వర్ కథలు నిలుస్తాయన్నారు. సమాజంలో విధ్వంసకరమైన వ్యక్తులు సమాజానికి ఆదర్శమైన వ్యక్తులుగా రూపొందే



తీవ్రమైన సామాజిక విస్ఫోటనాన్ని కూడా రచయిత కథల్లో చూపించారన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన కొండ్రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ఈ తరం సాహిత్యంలో మరింత వేగంగా రాణించవలసి ఉందని చదువులు ఉద్యోగాలు వెంటపడి సాహిత్యాన్ని పూర్తిగా వదిలేస్తున్నారనే ఆవేదన వ్యక్తం చేశారు ఇటువంటి సమయంలో ఉమామహేశ్వర్ వంటి రచయితలు యువతకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చదువుల బాబు మాట్లాడుతూ ఉమామహేశ్వర్ సామాజిక స్వాప్నికుడని అందుకు తగినట్టుగానే ఆయన కథలు వెలుబడడం శుభపరిణామం అన్నారు. జింకా సుబ్రహ్మణ్యం తన ప్రసంగంలో సాహిత్యంలో కథలు ఎవరికైనా గుర్తుండి పోతాయని ఎటువంటి ప్రబోధాన్నైనా అయినా ఎటువంటి సంఘర్షణనైనా కథల్లో బాగా చెప్పవచ్చుని అలా ప్రతి జీవన చిత్రాన్ని కథలుగా మారుస్తున్న రచయితకు శుభాకాంక్షలు చెప్పారు. ప్రసిద్ధ కథా రచయిత పాలగిరి విశ్వ ప్రసాద్ రెడ్డి కొత్తపల్లి శీను, బాలగంగాధర్ తిలక్ లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది సాహితీ మిత్రులు కళాకారులు కవులు అభిమానులు పాల్గొన్నారు.

## శివాలయంలో రథసప్తమి ప్రత్యేక పూజలు



పెద్దతిప్ప సముద్రం: మేజర్ న్యూస్ : మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో రథసప్తమి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అరుణ పారాయణ సాహిత్య సూర్య నమస్కార పూర్వక అరుణ హోమం. పూర్ణోహుతి రథమునకు పూజ. అనంతరం మహా మంగళహారతి ప్రత్యక పూజలను నిర్వహించారు. ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## టీడీపీ కార్యకర్త మృతికి నివాళులర్పించిన ప్రసాద్ బాబు



సంబేపల్లి మేజర్‌న్యూస్ : సీనియర్ టిడిపి కార్యకర్త తిరుపతి వారాది ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుసుగవాసి ప్రసాద్ బాబు. ఆదివారం గురిగింజ కుంట గ్రామం నిన్నే పల్లెలో జరిగిన వారాది విషాద స్మారక కార్యక్రమం లో పాల్గొన్నారు. వారధి కుమారుడు నాగేశ్వర తో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి వారధి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాలి వారి పల్లెలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ గాలి వారి పల్లెలో బూత్ నెంబర్ 197లో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గ తరఫున ఉత్తమ బి ఎల్ వో గా ఎన్నికైన ఊటుకూరు వీఆర్వో శివ రాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకొని తద్వారా మంచి సమాజ నిర్మాణానికి ఎంతో దోహదపడుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రతి ఒక్కరికి ఓటు యొక్క విశిష్టతను తెలియజేసి వారిచే ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో 197 పోలింగ్ బూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఓటు మన హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




సంబేపల్లి మేజర్ న్యూస్ : ఓటు మన హక్కు అని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి పేర్కొన్నారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి తాసిల్దార్ కార్యాలయం నుండి సంత గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. నోటుకు ఓటు మనకే చేటు, ఓటు వజ్రాయుధం, ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని నినాదాలతో ప్ల కార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగి ఉండడమే కాకుండా ఎన్నికలలో కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకోవడమే బాధ్యతగల పౌరులు అన్నారు.ప్రతి ఏటాజనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్న, ప్రజాస్వామ్యానికి పునాదులు వేయాలన్న ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ రవిచంద్ర రాజు విద్యార్థులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఏడుకొండల రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా సాయుధ దళాల (ఏఆర్) డిఎస్పీగా,డి.ఏడుకొండల రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీకి ఎస్పీ పలు కీలక సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.సాయుధ దళ విభాగంలో ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది అత్యున్నత స్థాయి క్రమశిక్షణను పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఏఆర్ విభాగంలో పనిచేసే సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని,వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.సిబ్బందికి నిరంతరం వృత్తిపరమైన శిక్షణ అందించాలని,ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులకు ఏఆర్ విభాగం పూర్తిస్థాయిలో సమన్వయం అందిస్తూ మద్దతుగా నిలవాలని ఎస్పీ స్పష్టం చేశారు.అనంతరం ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా,క్రమశిక్షణతో కూడిన సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## తిరుమల పాదయాత్ర భక్తులకు ఊటుకూరు శివాలయంలో అల్పాహారం ఏర్పాటు



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట పట్టణం బోయపాలెం వీధిలో ఉండే రామాలయం నుండి ప్రారంభమైన వాల్మీకి సంఘం 18వ తిరుమల మహా పాదయాత్ర భక్తులకు రాజంపేట మండలం ఊటుకూరు శివాలయంలో ఊటుకూరు, భువనగిరి పల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా జరుగుతున్న ఈ వాల్మీకి సంఘం పాదయాత్ర భక్తులకు ఈ అల్పాహారం ఏర్పాటు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని గ్రామ యువత పేర్కొన్నారు. స్వామి భక్తులకు ఈ అల్పాహారం ఏర్పాటు చేసి వారి ఆశీర్వచనాలు స్వీకరించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం పెద్దలను సత్కరించిన నాయకులు



చిట్వేలి మేజర్ న్యూస్ : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజెన్ను పెద్దలను గౌరవించడం మన సాంప్రదాయమని ఓటు హక్కు వినియోగం మన పెద్దలు ఓటు ఆయుధంతో ముందుకు వెళ్లిన సీనియర్లను గౌరవించడం జరిగిందని. చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు నాయుడు, ఉప సర్పంచ్ బాలు రెడ్డయ్య, వెల్లడించారు. ఈ సందర్భంగా సి కందులు వారి పల్లె,లో సీనియర్ సిటిజన్ మద్దిన మునయ్య నాయుడు, ను శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటితరం ఓటర్లకు సీనియర్ సిటిజన్లో స్ఫూర్తి అన్నారు. అలాంటి వారిని గౌరవించుకోవడం మంచి సాంప్రదాయమన్నారు. ఓటు విలువ ఆ హక్కు మనకు ఒక బాధ్యత లాంటిది అని అన్నారు. భారతదేశ పౌరులుగా ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో స్వాతి, సెక్రటరీ హరికృష్ణ, మాచినేని సుబ్బరామయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతిపౌరుడు తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ వెల్లడి**

**- ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నా భారత్ నా ఓటు అనే నినాదంతో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బీటీ కళాశాల బీసెంట్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశానికి ముందు కలెక్టర్ కార్యాలయం నుంచి బీటీ కళాశాల వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ యువత ఓటర్లుగా నమోదు కావడమే కాకుండా ప్రజాస్వామ్య బలోపేతానికి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కొత్తగా ఓటర్లుగా నమోదు అయిన యువతకు గుర్తింపు కార్డులు అందజేశారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ఒక హక్కు మాత్రమే కాక బాధ్యత కూడా అని అధికారులు తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడం,ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సబ్ కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునిబిల్లి

జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.ప్రజాస్వామ్యం లో ప్రతి ఓటు విలువైనదని,అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొంటూ ఎక్కువసార్లు ఓటు వేసిన సీనియర్ సిటిజన్లను దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు.యువ ఓటర్లకు ఓటర్ కార్డులు పంపిణీ చేశారు.అలాగే వివిధ ప్రైవేట్ కళాశాలల్లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన,చిత్రలేఖనం,వంటి పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్ఓ మధుసూదన్ రావు,జివిఎస్డబ్ల్యుఓ లక్ష్మీపతిలతో కలిసి పురపాలక సంఘం అధికారులు,వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మైదుకూరులో ఓటర్ల దినోత్సవ ర్యాలీ




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణంలో రెవిన్యూ, మునిసిపల్ అధికారులు 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ. ఎంపీడీఓ కార్యాలయం నుండి రాయల కూడలి వరకు ర్యాలీ చేపట్టిన మైదుకూరు నియోజకవర్గ ప్రత్యేక ఎన్నికల అధికారి శాంతమ్మ, తహసీల్దార్ రాజసింహ నరేంద్ర ,కమీషనర్ రంగస్వామి, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు. రాయల కూడలిలో విద్యార్థులతో మానవ హారం ఏర్పడి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ఎన్నికల అధికారి శాంతమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం విధిగా నమోదు చేసుకోవాలన్నారు.ముఖ్యంగా యువత కాలేజీ విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోవాలని సూచించారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా మంచి నాయకున్ని ఎన్నుకోవడం ద్వారా దేశ ప్రతిష్ట పెరగడమే కాకుండా తమ తలరాతలు మారుతాయని తెలిపారు. నియోజకవర్గంలో 100% ఓటర్ నమోదుకు కృషి చేస్తామని తెలిపిన అధికారులు.

## సహాయం కోసం ఎదురుచూపులు

**ఆపరేషన్‌కు రూ.5 లక్షల అవుతుంది దాతలు ముందుకువచ్చి బాలుని ఆదుకోవాలి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు**



కమలాపురం, మేజర్‌న్యూస్ : ఓ బాలుని చూపులు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి వివరాలకు వెళితే మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామం లో నివాసం ఉన్న చిన్నాగారి శ్రీనివాసులు చిన్నా గారి అనూష దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు వారికి 4 సంవత్సరాల వెంకట ప్రణయ్ అనే కుమారుడు ఉన్నారు. ఈ బాలుడు సాటి పిల్లలతో ఆడుకునే పిల్లవాడు మూడు రోజులు తీవ్ర జ్వరం రావడంతో చికిత్స కోసం కడప రిమ్స్ కు వెళ్లారు అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు వెంటనే ఆ బాలున్ని మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తీసుకు వెళ్లండి అని తల్లిదండ్రులకు తెలిపారు తల్లిదండ్రులు వెంటనే ఆ బాలుని చెన్నైకి తీసుకుని వెళ్లిపోయారు అక్కడి వైద్యులు పరీక్షలు చేసి బాలునికి గుండె లివర్ కిడ్నీలు వైరస్ సోకడం జరిగినది అని డాక్టర్స్ చెప్పారు 3 ఆపరేషన్స్ చేయాలని వైద్యులు తెలియజేశారు ఈ బాలుడు యొక్క తల్లిదండ్రులు కూలి పని చేసుకొని ప్రతిరోజు జీవనం కొనసాగించేవారు ఆపరేషన్ చేపించే స్తోమత లేదు దయచేసి ఆర్థిక సహాయం చేయవలసిందిగా హృదయముగల ప్రతి ఒక్కరిని వేడుకుంటున్నాం. ఈ తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకొని మీకు తోచినంత సహాయం చేయాలని అర్థిస్తున్నాము. చెన్నైలో మూడు ఆపరేషన్లకి కలిపి డాక్టర్స్ దాదాపు ఐదు లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలియజేశారు తల్లిదండ్రులు ఆర్థిక స్తోమత లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు దాతలు సహకరించి తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని ఆ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతదేహం లభ్యం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని ఎర్రబల్లె గ్రామంలో ఆదివారం కడప – బద్వేల్ ప్రధాన రహదారి ప్రక్కన చెట్ల పొదలలో ఓ వ్యక్తి మృతదేహం అనుమానాస్పద స్థితిలో లభ్యమయింది స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు అట్లూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు మృతుడు చనిపోయి ఐదు రోజుల అయి ఉండ వచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు మృతుడు చనిపోయిన ప్రదేశంలో నూనె డబ్బా, కట్టెల బ్యాగు, మొబైల్ కూడా లభ్యమయింది పోలీసులు అందించిన సమాచారం మేరకు సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని పోస్టుమార్టం కొరకు తీసుకుపోలేని స్థితిలో మృతదేహం ఉందని సోమవారం మృతదేహం ఉన్న ప్రదేశంలోనే పోస్టుమార్టం నిర్వహించడం జరుగుతుందన్నారు మృతి చెందిన వ్యక్తి బద్వేల్ సుమిత్రానగర్ కు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు ఈనెల 20 తేదీన ఇంటి దగ్గర నుండి బయలుదేరి మిస్ అయ్యాడని బద్వేల్ పోలీస్ స్టేషన్ లో 21వ తేదీన మిస్సింగ్ కేసు రిజిస్టర్ అయిందని అట్లూరు పోలీసులు తెలిపారు హత్యనా, ఆత్మహత్యనా, సమస్య ఏం జరిగిందో తెలియాలంటే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది ఏది ఏమైనా హైవే రోడ్డు పక్కన కొద్ది దూరంలోనే ఒక వ్యక్తి మృతదేహం పూర్తిగా కాలిపోయి చనిపోవడం మృతదేహం లభ్యమవడం బాడీ మొత్తం కూడా పురుగులు పట్టి ఉండడం అనేది స్థానిక ప్రజలలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి

# ఆ అధికారి కిరీటం పై, మరో కలికితురాయి!!

**మనోహర రెడ్డికిప్రశంసల హారం!!**

**ఉత్తమ సహాయ ఎన్నికల నమోదు అధికారిగా ప్రశంశ**

**రెవిన్యూ అధికారుల సంబరాలు**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు నియోజకవర్గం 2026 ఉత్తమ సహాయ ఎన్నికల నమోదు అధికారిగా రాజుపాళెం తాహశీల్దార్ జె. మనోహర్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ప్రశంసాపత్రం మెమొంటోను అందుకున్నారు 16వజాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావేటి విజయానంద్ చేతుల మీదుగా మనోహర్ రెడ్డిప్రతిష్టాత్మకమైన ప్రశంశా పత్రం మెమొంటోను అందుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ డైరెక్టర్ జనరల్ ఏఎస్ సీఐ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సమక్షంలో ఈ ప్రశంసపతాన్ని తాహశీల్దార్ కు ప్రధానం చేశారు గతంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మనోహర్ రెడ్డి ఉత్తమరెవిన్యూ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ల నుంచి ప్రశంస పత్రాలను అందుకుని అందరి మన్నలను పొందారు ప్రజలు రైతులకు మంచి సేవలు అందించడం ఎంతో ఓర్పుగా సమస్యలను పరిష్కరించడంలో మనోహర్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు ఉత్తమ సహాయ ఎన్నికల నమోదు అధికారిగా ప్రశంస పత్రం అందుకోవడం పై మండల ప్రజలు ప్రజా ప్రతినిధులుగ్రామ రెవెన్యూ అధికారులు సిబ్బంది ఇతర మండల స్థాయి అధికారులు మనోహర్ రెడ్డికి ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## చెన్నంపల్లి చెరువు తూము పరిష్కరించి రైతులను ఆదుకోవాలంటూ వినతి

**బుట్ట దాఖలు చేసిన ఇరిగేషన్ అధికారులు..! - రైతులుఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని ప్రజా ప్రతినిధులు..**

**వాలంటరీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి చొరవతో తూముకు విముక్తి - ఆనందం వ్యక్తం చేసిన రైతులు..**





బద్వేల్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి చెన్నంపల్లి చెరువు నుండి తూముల గుండా చెముడూరు, చిన్న కేశంపల్లి, పెద్ద కేశంపల్లి, బయన పల్లి కి వెళ్లే కాలువలకు నీరు నిలిచిపోవడం వల్ల రైతులకు పంట సాగుకు నీరు ఇబ్బందిగా మారడంతో గత రెండు నెలల నుండి అధికారుల దృష్టికి తీసుకొనివెల్లగా సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు వాపోయారు. ఈ సమస్యపై అనేక విధాలుగా ప్రయత్నించగా అది ఫలించకపోవడంతో కొంతమంది రైతులు కలిసి బైనపల్లెకి చెందిన వైసిపి నాయకుడు వాలంటరీ విభాగ అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ను కలిసి ఈ రైతుల సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే స్పందించి ఈరోజు మధ్యాహ్నం గ్రామ రైతులు మరియు కొన్ని యంత్రాల ద్వారా అక్కడ తూములకు అడ్డంగా ఉన్న మట్టిని మరియు రాళ్ళను తొలగించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు పోవుటకు సజావుగా ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి రైతులు మరియు గ్రామప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమంలో చిన్నకేశం పల్లెకు చెందిన టిడిపి నాయకుడు గాజులపల్లి జయరాం రెడ్డి, చింతల చెరువు సర్పంచ్ వేణు పద్మావతి, ఉప సర్పంచ్ రవి కుమార్ రెడ్డి, పొన్న సుబ్బయ్య, మీసాల మల్లికార్జున, మదూరు సునీత్ , శీలం వంశి మరియు గ్రామ ప్రజలు రైతులు తదుపరులు పాల్గొన్నారు.

# కేపీ ఉల్లికి నిలకడగా లేని ధర..!

**దిగుబడి అంతంత మాత్రమే**

**రూ14 వేల నుంచి రూ.6 వేలకు తగ్గించిన వ్యాపారస్తులు**

**లబోదిబో మంటున్న రైతులు**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో సాగు అయిన కేపీ ఉల్లి గడ్డలకు ధర చెప్పలేనంతగా పడిపోయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కేపీ ఉల్లి ధర క్వింటాలకు రూ12వేల నుండి 14వేల రూపాయల వరకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అయితే కేపీ ఉల్లి దిగుబడి మాత్రం అంతంత మాత్రమే ఉంది. అయితే ఈ నెల 20వ తేదీ తరువాత పరిస్థితులు ఒక సారిగా మారిపోయి వ్యాపారస్తులు 14 వేల రూపాయలు 9వేలు రూపాయలకు, ఆదివారం 6 వేల రూపాయలతో వ్యాపారస్తులు కొనుగోలు చేసి ధర తగ్గించారని రైతులు వాపోతున్నారు.వివరాల్లోకి వెళితే దువ్వూరు మండలంలోని నీలాపురం, మదిరేపల్లె, మూడిండ్లపల్లె,చల్లబసాయిపల్లె, చిన్నసింగనపల్లె, గొల్లపల్లి, మానేరాంపల్లె, కటికపల్లె, దాసరిపల్లె, బాలయపల్లె తదితర గ్రామాల్లో సుమారు 2వేల ఎకరాల్లో కేపీ ఉల్లి పంటను సాగు చేశారు. ప్రస్తుతం ఉల్లి పంట దిగుబడులు చేతికి వస్తున్నాయి. ఇక్కడ రైతులు పండించే కేపీ ఉల్లిగడ్డలకు మనదేశంలో ఎవరు ఉపయోగించక పోయినా, ఈ కేపీ ఉల్లిగడ్డలకు ఇతర దేశాల్లో సింగపూర్, థాయిలాండ్, మలేషియా,హాంకాంగ్, స్విజర్లాండ్ తదితర దేశాలకు ఎగుమతి అవుతుంటాయి. అందులో భాగంగా దిగుబడి వచ్చే సమయంలో వ్యాపారస్తులు దువ్వూరు, మైదుకూరు, చాగలమర్రి ప్రాంతాలలో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా రావడం ప్రకృతి సహకరించకపోవడంతో కేపీ ఉల్లి పంట దిగుబడులు అంతంత మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం దువ్వూరు మండలంలో కేపీ ఉల్లి పంట 2వేల ఎకరాల్లో సాగు చేయగా దిగుబడి మాత్రం ఎకరాకు 5 క్వింటాళ్ల నుండి 20 క్వింటాళ్ల లోపు వస్తోంది. ఎక్కువ భాగం10 క్వింటాళ్ల లోపే ఎకరాకు దిగుబడి వస్తుండటంతో ధర ఉన్నా దిగుబడి లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. చాలా గ్రామాల్లో రైతులకు ఎకరా ఉల్లిపంట నూర్పి ళ్ళు చేయగా కేవలం 4నుంచి 6 క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. ఒక క్వింటాల్ కు 12 వేల రూపాయలు చొప్పున వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. సరుకు నాణ్యతను బట్టి కేపీ ఉల్లి గడ్డలను క్వింటాలకు 12వేల నుండి 14 వేల రూపాయల వరకు కొనుగోలు చేయడం జరుగుతోంది.దువ్వూరు మండలం చిన్న సింగనపల్లె గ్రామంలో కేపీ ఉల్లిగడ్డలు నాణ్యతగా ఉండటంతో అత్యధికంగా ఒక క్వింటాళ్లకు 14,000 రూపాయలు చెల్లించి వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఈ ధర వచ్చింది. దిగుబడులు లేకపోవడంతోనే అమాంతం ధరలు పెరిగినట్లు రైతులు భావిస్తున్నారు. గత ఏడాది దిగుబడి లేకపోయినా ధరలు అంతంత మాత్రమే ఉండేవి. ఈసారి మాత్రం దిగుబడి పూర్తిగా తగ్గిపోయిన ధర అమాంతం పెరిగిపోయింది. వ్యాపారస్తులు 100 కేజీల పేరుతో 120 కేజీలు తీసుకుంటూ ఉల్లిగడ్డలు కొనుగోలు చేస్తున్నారు. ధర ఎక్కువగా ఉండటంతో రైతులు కూడా మార్కెట్ యార్డ్ సౌకర్యం కల్పించాలని కోరడం లేదు. అయితే ఆదివారం 5000 నుంచి 6000 రూపాయలు వరకు రైతుల పంట కొనుగోలు చేశారు. ఇతర దేశాలలో కేపీ ఉల్లిగడ్డలకు మంచి గిరాకీ ఉన్నా మైదుకూరు నియోజకవర్గంలోని చుట్టుపక్కల గ్రామాల్లో కేపీ ఉల్లిపాయలకు రేటు తగ్గించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారస్తులను వివరణ అడగగా ప్రస్తుతం మార్కెట్లో కేపీ ఉల్లిగడ్డలు సన్నగా ఉన్నాయని, కర్ణాటక రాష్ట్రంలోని చిక్ బల్లాపూర్, గౌరిబిదనూర్ జిల్లాల్లో పంట దిగుబడి వచ్చిందని అందువలన మన ప్రాంతం లోని కెపి ఉల్లిగడ్డలకు రేటు తగ్గిందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఏమైనా వ్యాపారస్తులు సిండికేట్ అయ్యారని రైతన్నలు వాపోతున్నారు. ఈ సంవత్సరం అయినా మంచి గిరాకీ ఉంది. అంతో ఇంతో లాభాలు పొందాలనుకున్నసమయంలో మార్కెట్లో రేటు తగ్గించడం జరిగిందని రైతులు వాపోతున్నారు. 15 రోజులు లోపలనే 14000 నుంచి 5000 వరకు ధర తగ్గించడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
సోమవారం
26 జనవరి 2026

## నిత్య పూజ స్వామికి ప్రత్యేక పూజలు

### టిడిపి ఇన్చార్జి చమర్తి, జగన్మోహన్ రాజు

### ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికిన అర్చకులు



సిద్ధవటం మేజర్ న్యూస్ : లంకమల, అభయారణ్యంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ నిత్య పూజేశ్వర ఆలయంలో ఆదివారం రథసప్తమి పండుగ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కుటుంబీకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోన ఆలయంలో ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కుటుంబీకులు ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహించారు ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జగన్మోహన్ రాజు మాట్లాడుతూ పంచలింగాల గుడి వద్ద నుండి కాలినడకన వచ్చే భక్తులకు రహదారి, మహిళలకు టాయిలెట్ గదులు శాశ్వత పరిష్కారం దిశగా కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎండోమెంట్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని ఆలయంలో ఆలయ అర్చకులు ఒకరే ఉన్నారని, మరొకరిని, నియమించేందుకు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి నివేదిక పంపాలని, ఎండోమెంట్, ఇంచార్జ్ ఈవో శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు మహాశివరాత్రి పండుగ సందర్భంగా భక్తులకు, మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని దూర ప్రాంతాల నుండి వివిధ వాహనాల్లో వచ్చే భక్తులకు ఎటువంటి సమస్య లేకుండా స్వామివారి దర్శనం కలిగే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో, ఎండోమెంట్ ఇన్చార్జి ఈవో, శ్రీధర్, చైర్మన్, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, ఆలయ అర్చకులు, సుబ్రహ్మణ్యం శర్మ, టిడిపి మండల అధ్యక్షులు, రాజశేఖర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, నాగ ముని రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు, చలమయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, నియోజకవర్గం రైతు విభాగపు కార్యదర్శి, మల్లు వెంకట సుబ్బారెడ్డి, పార్ల శ్రీనివాసులు, రాంప్రసాద్ యాదవ్, హరి ప్రసాద్, కృష్ణ యాదవ్, తదితర మండల టిడిపి నేతలు ఎండోమెంట్ సిబ్బంది చంద్ర, సిద్ధవటం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గ్రామ సింహాలు దెబ్బకి మేజర్ పంచాయతీ ప్రజలు బెంబేలు



నందలూరు మేజర్ న్యూస్: నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ లో ప్రజలు వీధి కుక్కల దెబ్బకి బెంబేలు పోతున్నారు. ఎ వీధిలో చూసిన గుంపులు గుంపులుగా కుక్కలు దర్శనం ఇస్తున్నాయి. రోడ్డు పైన ఒంటరిగా వెళ్లాలంటే ఎక్కడ కుక్కలు వచ్చి దాడి చేస్తాయో భయంగా ఉంటుందని స్థానికులు అంటున్నారు. వీధుల్లో చిన్న పిల్లలు స్కూల్ కి మరియు బయట ప్రదేశాలలో నికి పంపాడానికి ఇబ్బందులు పడుతున్నాము.. గత నెలలో పంచాయతీ అధికారులు కుక్కలను పట్టించామని భారీ ప్రకటనలు చేశారు. ఎక్కడ ఉన్న కుక్కలను పెట్టుకున్నారో అర్థం కావడం లేదు. అరవపల్లి క్రీడా మైదానం పరిసర ప్రాంతాల్లో రాత్రి పూట నిద్ర లేకుండా ఒకటే అరుపులు వాటి దెబ్బకు పిల్లలు భయభ్రాంతలకు గురి అవుతున్నారు. పంచాయతీ లోనే నామత్రంగా ఒకటి రెండు కుక్కలను పట్టి పంచాయతీ ఇంకా ఎక్కడా లేవు అన్న రీతి లో ప్రకటనలు చేశారు. ఇకకైన అధికారులు పంచాయతీ పరిధి లో ఉన్న కుక్కల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలం తహశీల్దార్ అమరేశ్వరి అధ్వర్యంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నాగిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఓటు అనేది 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం హక్కు అని, ఎవరైతే 18 సంవత్సారాలు పూర్తి అయిన వారు తప్పక ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుశీల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయ భారతి, వి ఆర్ ఒ లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు , ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

### - ర్యాలీలో పాల్గొన్న మండల స్థాయి అధికారులు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.తహసీల్దార్ బావాజాన్,ఎంపీడీవో అబ్దుల్ షకూర్,మున్సిపల్ కమీషనర్ బి.రమాదేవి,విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వరచారి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురప్రముఖులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.ఇందులో భాగంగా పట్టణంలో ర్యాలీ,సీనియర్ ఓటర్ల సన్మానం,ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని,ఇందులో ఓటు హక్కు ప్రధాన ఆయుధం అన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు తీసుకోవాలని,ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం

**వీఎన్‌పల్లె మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని రిటర్నింగ్ ఆఫీసర్ పి. వెంకటపతి తెలిపారు. ఆదివారం 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ ఆఫీసర్ పి. వెంకటపతి, ప్రొద్దుటూరు తహసిల్దార్ వి. గంగయ్య, డిప్యూటీ తహసిల్దార్ అజయ్ బాబు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజానికి విశేష సేవలందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అలాగే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన ఉత్తమ బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) మరియు ఉత్తమ సూపర్వైజర్?లకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారి ౘ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్.హెచ్.ఏ.ఐ. వెంకటపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ గంగయ్య ఓటు భారతదేశ ప్రజాస్వామ్య పౌరసత్వానికి వెన్నెముక వంటిదని తెలిపారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ



తహసిల్దార్ కార్యాలయం నుంచి రాజీవ్ సర్కిల్ వరకు కొనసాగగా, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాజుపాలెం తహసీల్దార్ అయిన జె. మనోహర్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ఏరో గా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ద్వారా అవార్డు తీసుకున్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా ఓటర్ల దినోత్సవం అవగాహన ర్యాలీ




ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రజల్లో ఓటు హక్కు పట్ల చైతన్యం కలిగించే ఉద్దేశంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుండి కోదండరామాలయం వరకు అవగాహన ర్యాలీ చేపట్టి ప్రజలకు ఓటు విలువను వివరించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం మానవహారం ఏర్పాటు చేసి “ఓటు హక్కు -- ప్రజాస్వామ్య శక్తి” అనే సందేశాన్ని ప్రజలకు చాటి చెప్పారు. అనంతరం ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి అందరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు అనేది ప్రతి పౌరుడికి లభించిన అమూల్యమైన రాజ్యాంగ హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరును నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తప్పకుండా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. డి.టి. అంజన గౌరీ, . శ్రీ సాయి భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య, ఆర్.ఐ. భాస్కర్ రెడ్డి, ఒంటిమిట్ట వీఆర్ఓ అంజి తదితరులు కూడా ఓటు హక్కు ప్రాధాన్యతపై వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు ఓటు విలువను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా రథసప్తమి వేడుకలు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్; స్థానిక ఒంటిమిట్ట మండల కేంద్రంలోని ఏకశిలా నగరం నందు శ్రీ మాతంగ మహాపీఠం ఆధ్వర్యంలో రథసప్తమి పురస్కరించుకొని శ్రీ కోదండ రామస్వామి ఆలయ సమీపము ఉన్న రామతీర్థ లక్ష్మణ తీర్థ దగ్గర నుండి శ్రీశ్రీ మాతాంగ మహాపీఠం పీఠాధిపతులు శ్రీ మాతంగానందగిరి స్వాముల వారు భక్తులను రామ లక్ష్మణ తీర్థాలలో శ్రీ సూర్య భగన్నారాయణ మంత్రముతో ఆర్క పత్రములతో సర్వరోగ నివారణ కోసం భక్తులకు అనుస్టనం చేసి ఆశీర్వాదం ఇచ్చినారు. అక్కడ నుంచి భక్తులతో నగర సంకీర్తన చేసుకుంటూ ఏకశిలా నగరంలోని కళా వీధిలో స్వయంభు గా దర్శనమిస్తున్న శ్రీ శ్రీ ఆది జాంబవంతుని మూలవిరాట్ దగ్గర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పురవీధుల నుండి నగర సంకీర్తనతో వచ్చి శ్రీ కోదండ రామస్వామి కి భక్తాగ్రేశ్వరులైనటువంటి భక్త మాల ఓబన్న మంటపము దగ్గర పూలమాలవేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం శ్రీ కోదండ రామస్వామి దేవాలయ ప్రధాన అర్చకులవారు శ్రీ రాఘవాచార్యులు పూర్ణకుంభంతో ఆహ్వానించి శ్రీ సీతారామ లక్ష్మణ సమేత స్వాములవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మాతంగ మహాపీఠం మేనేజర్ కే నాగభూషణం గొల్లపల్లి గురవయ్య అరవింద లీలా కృష్ణా యానాది గంగిరెడ్డి శివరాజ్ కుమార్ తదిత భక్తులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవం

## నేడు భారత గణతంత్ర దినోత్సవం



చక్రాయపేట, మేజర్ న్యూస్: భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్? పూర్ణ స్వరాజ్?ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవుదినాల్లో ఇది కూడా ఒకటి. ఇది కాక భారత స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి మిగిలిన రెండు జాతీయ సెలవులు.

**చరిత్ర:** 1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు.౹౩౨ ఆ రోజును స్వాతంత్ర్య దిన్షోత్సవంగా వ్యవహరించారు. ఐతే దేశ స్వాతంత్ర్య దినం బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రూ తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26ను దేశ గణతంత్ర దినోత్సవంగా చేశారు. భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు. ఆ రోజును స్వాతంత్ర్య దినోత్సవంగా వ్యవహరించారు.

# దీర్ఘాయుష్షు.. రహస్యంయోగా.. (వ్యాయామం)

## దీర్ఘాయుష్షుకు అసలు రహస్యం .... రోజువారి నిలకడైన కదలిక....!





చక్రాయపేట, మేజర్న్యూస్: ఉరుకులు పరుగులు, రణగోణ శబ్దాల మధ్య యాంత్రిక జీవనం, ఆర్థికంగా ఎదగాలన్న తపన, అందరికన్నా ముందుండాలనే తాపత్రయం, నిరంతర శ్రమ, నిద్రలేమి, ఒత్తిడి, గంటల తరబడి కూర్చొని చేసే పని, ప్రాసెస్ చేసిన(కృత) ఆహారం తీసుకోవడం, జీవగడియారానికి విరుద్ధంగా పనిచేయటం, వేళకు తినకపోవడం, రోజువారి నిలకడైన కదలిక , వ్యాయామం, యోగా లేకపోవడం..... వెరసి నేడు చిన్న వయసులోనే క్యాన్సర్లు, గుండెపోట్లు, షుగరు వంటి వ్యాధులతో సంపూర్ణ జీవితం అనుభవించకుండానే మరణిస్తున్నారు. ఈ రోజుల్లో మనిషి సగటు వయసు సుమారు 60 నుంచి 70 ఏళ్లు . నిండు నూరేళ్ల పాటు ఆరోగ్యంగా జీవించాలి అనుకుంటున్నారా. ఇది సాధ్యం కాదని అనుకోవద్దు. నూరేళ్ల పాటు బతకడం సాధ్యమే అంటున్నారు వైయస్సార్ కడప జిల్లా మైదుకూరుకు చెందిన విశ్రాంత ప్రధానో పాధ్యాయులు అందావెంకటసుబ్బన్న .లి అని మైదుకూరుకు చెందిన ప్రముఖ రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం, నిలకడైన కదలిక, యోగా ,ధ్యానం చెయ్యాలి. మితాహారం తీసుకోవాలి. 80 శాతం తిన్న తర్వాత ఆపాలి దీన్నే జపనీలు హర హచి బు అంటారు. చక్కెర తగ్గించాలి. రోజుకు సుమారు 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలి. స్నేహితులతో కుటుంబ సభ్యులతో సరదాగా నవ్వుకునేటట్లు గడపాలి. ధూమ,మద్యపానం మానాలి. రోజువారి నడక,తోటపని,ఇంటిపనితో శరీరం తేలికౌవుతుంది. జీవితంపై స్పష్టత ఉండాలి. బలమైన కారణం లేదా లక్ష్యం కలిగి ఉంటే వారిని మానసికంగా దృఢంగా ఉంచుతుంది. అందా వెంకట సుబ్బన్న తల్లిదండ్రులు అందా చెన్నమ్మ వెంకటయ్య. వీరు మొదట ఇత్తడి పని చేసేవారు. వీరిది అక్కులాయిపల్లెలో నాలుగు ఎకరాల పొలంలో వ్యవసాయం చేసే వ్యవసాయ ఆధారిత కుటుంబం. సుబ్బన్న 1932లో వనిపెంట గ్రామంలో జన్మించారు. ఇక్కడే ప్రాథమిక పాఠశాలలో ఏడవ తరగతి వరకు చదివారు. చాగలమర్రి లో (ప్రస్తుతం నంద్యాల జిల్లా) హైస్కూల్ చదువు చదివారు. తర్వాత గుంటూరులోని ఏసీ కళాశాలలో ట్రూ హిస్టరీ ఏ లాజిక్ చదివారు. మన ప్రక్క రాష్ట్రమైన తెలంగాణ నిజాంబాద్ జిల్లా కందూర్లో మొదట టీచరుగా ఉద్యోగంలో 1.11.1955 లో చేరారు. సుబ్బన్నకు ఆరు మంది సంతానం. పెద్ద వెంకటేశ్వరరావు, చిన్న వెంకటేశ్వరరావు, సాంబశివరావు, పార్వతి, బాలగంగాధర్, శ్రీదేవి. 1963లో వైయస్సార్ కడప జిల్లా మన్నెరెవాండ్లపల్లికి బదిలీ అయ్యారు. వివిధ ప్రాంతా లలో ఉద్యోగం చేసి చివరకు పాతపాలెంలో 1994 జూన్ 30 తేదీన రిటైర్డ్ అయ్యారు. సుబ్బన్న దీర్ఘాయుష్కు కారణం యోగ. చాగలమర్రిలో విద్యనభ్యసించే సమయంలో సుబ్బన్న స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు యోగా నిపుణులు మల్లికార్జున శాస్త్రి దగ్గర యోగా నేర్చుకున్నారు. సుబ్బన్న ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు యోగ చేసే అలవాటు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు . తను చేసే యోగా గురించి తెలుసుకొని వచ్చిన చాలా మంది విద్యార్థులకు ఉచితంగా యోగ నేర్పిస్తున్నారు. 2016 లో మోకాలు ఆపరేషన్ చేసుకోవడంతో ప్రస్తుతం యోగ మోకాళ్ళకు సంబంధించినది కాకుండా ఇతర ఆసనాలు వేస్తున్నారు. తనకు చేతులు భూమిపై పెట్టి కాళ్లు,తల,దేహాన్ని గాలిలో ఉంచే ఆసనమంటే ఇష్టం. వీరికి ప్రస్తుతం 94 ఏళ్ళు ఉన్నాయి. ఇప్పటికీ తనకు మతిమరుపు లేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. ప్రస్తుత కాలంలో 70 ఏళ్లకే అల్జీమర్స్ (మతిమరుపు) వస్తున్నాయి. తన దీర్ఘాయుష్కు రోజు తీసుకునే సంగటి ,రొట్టె, కొర్ర, జొన్న అన్నం, కారణమంటూనే తన ధర్మపత్ని(నాగమ్మ) తనకు ఏ కొంచెం ఆహారం అందించడంలో ఆలస్యమైన ప్లేటు ఇసిరి కొట్టేవాడినని గుర్తు చేసుకున్నారు. ఆహారం తీసుకునే సమయానికి అంత ప్రాధాన్యత ఇచ్చేవారు. ఇప్పటికీ ప్రతి రోజూ అర కిలోమీటర్ నుంచి ఒక కిలోమీటర్ దూరం నడక సాగిస్తున్నారు. గ్రంథాలయానికి వెళ్తున్నారు. మిగతా సమయాలలో అన్ని దినపత్రికలు చదవడం, దూరదర్శన్ (టెలివిజన్) చూడ్డం. చివరగా నేటి సమాజంలో అందరూ తమ రోజువారి కార్యక్రమాలలో యోగా ను ఒక భాగంగా చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచిస్తున్నారు.



# రైతు అంగడిని ప్రారంభించిన డిఆర్ డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి



**చక్రాయపేట,** మేజర్న్యూస్: ఖాజీపేటలోని స్థానిక మండల మహిళా సమాఖ్య ఆవరణలో 'రైతు అంగడిని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఖాజీపేట మండల పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం, మహిళా మార్ట్, రైతు ఉత్పత్తిదారుల సంఘం మరియు ప్రకృతి వ్యవసాయ విభాగాల ఉమ్మడి సమన్వయంతో ఈ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ అంగడి ద్వారా రైతులు తాము పండించిన పంటలను ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించడం జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన రసాయన రహిత పంటలు, ఆకుకూరలు మరియు కూరగాయలు విరివిగా అందుబాటులో ఉంటాయి. గతంలో కేవలం మండల సమాఖ్య సమావేశాలు జరిగిన రోజుల్లో మాత్రమే ఈ విక్రయాలు జరిగేవి, కానీ ఇకపై ప్రతిరోజూ ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. పట్టణ ప్రజలు మరియు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రఘు, మండల వ్యవసాయాధికారి నాగార్చున, ఏపీ సిఎన్ఎఫ్ ఎడిపిఎం వసంత, ఏపిఎం శైలజ, క్షేత్ర స్థాయి సహాయకులు, పొదుపు సంఘాల ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వేదిక ( స్టేజి) నిర్మించిన 1983-86 బ్యాచ్ విద్యార్థులు

## అభినందించిన ఎంఈఓ

**చక్రాయపేట,** మేజర్న్యూస్. పోరుమామిళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1985-86 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గత నెలలో జరిగిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మిగిలిన 130000/- (లక్ష ముప్పై వేల) రూపాయలతో కమిటీ సభ్యుల అనుమతితో అధ్యక్షులు శెట్టెం చెన్నయ్య తాము చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వేదిక నిర్మాణం చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహిమాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి కొండి శెట్టి చేతులమీదుగా వేదిక ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లడుతూ ఎంతోమంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము జరుపుకున్నప్పటికి ఈ విధంగా పాఠశాల మౌళిక శాస్విత అవసరాన్ని గుర్తించి వేదిక నిర్మాణం చేయడం హర్షించదగ్గ విషయమని, ఇది పాఠశాలకు ఎంతో అవసరమని కొనియాడారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకునే వారు గమనించి వారు చదివిన పాఠశాలకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అయన కోరారు. అలాగే విశిష్ట అతిథి డాక్టర్ మార్కారెడ్డి మాట్లాడుతూ ఈ బ్యాచ్ వారు తీసుకున్న నిర్ణయం ఎంతో సంతృప్తి నిచ్చిందని ఆయన ప్రశంశించారు. వేదిక నిర్మించడం వలన ఈ పాఠశాల సముదాయంలో ఏ కార్యక్రమం అయినను జరుపుకునేందుకు ఉపయోగపడుతుందని అభినందించారు. ఈ కార్యక్రమం లో శెట్టెం చెన్నయ్య, షరీఫ్, సంగా శ్రీను, ఎం. సి రమణ,చెన్నారెడ్డి, నాగేంద్రారెడ్డి ఆవుల శ్రీను, గురుప్రసాద్, సి. వి.రమణ,సురేష్ బాబు, భాష, భాస్కర్,నాగార్జున



సంజీవరెడ్డి, రంతుమియా, ఉమాదేవి, సుబ్బరత్నమ్మ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

### - 25 మంది శస్త్రచికిత్సలకు ఎంపిక



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైదేహి హాస్పిటల్ సహకారంతో బి.కొత్తకోట బీసీ కాలనీ నందు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో 185 మందికి చికిత్స చేయగా అందులో 25 మంది రోగులకు పలు జబ్బులకు ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని డాక్టర్ లోకేష్ భరణి హామీ ఇచ్చారు.భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ వైద్యశిబిరానికి ముఖ్య అతిథులుగా సీఐ గోపాల్ రెడ్డి,ఇంచార్జి కమిషనర్ రమాదేవి హాజరుకాగా డియంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు మున్నా రెడ్డిబాషా,సూరి,ఎం.ఎస్ హార్డ్ వేర్ వేణు,పూల శ్రీనివాసులు,వై.హరీష్,నక్కా మహేష్, జయచంద్ర,కావడి శంకర,ఏఎన్ఎం రెడ్డెమ్మ,ఆశావర్కర్స్ కె.చంద్రకళావతి, వై.భారతి,రెడ్డిరాని,జె.భారతి,శ్యామల పాల్గొన్నారు. అదేవిధంగా మెడికల్ ఆఫీసర్ మొహమ్మద్ ఎస్తాని సహాయ, సహకారాలు అందించారు.

## యామసాని సుబ్బరామిరెడ్డి మృతికి ఇవాళ ఏడిపించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు:వెంకటరెడ్డి పల్లికి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు యామసాని సుబ్బరామిరెడ్డి మృతిచెందగా ఈరోజు మధ్యాహ్నం వారి సమాధి వద్దకు వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిడ నియోజకవర్గ ఇన్చార్జ్డ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు గారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, చింతల రవి, తేజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువు చేపల వేటకు ఎస్సీ, ఎస్టి, బీసీలకు అనుమతులు ఇవ్వాలి



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; మండల కేంద్రంలోని ఒంటిమిట్ట చెరువులో చేపల వేటకు ఎస్సీ, ఎస్టి, బీసీలకు కూడా అనుమతులు ఇవ్వాలని మత్స్యశాఖ అధికారులను మండల దళిత సంఘం నాయకుడు కత్తి చంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒంటిమిట్ట పంచాయతీలో దాదాపు 300 కుటుంబాలు ఉన్న ఎస్సీ, ఎస్టి బీసీ కుటుంబాలకు భూములు, గుట్టలతో ఎలాంటి వ్యవసాయ జీవనోపాధి కూడా లేదన్నారు. అలాంటివారికి ప్రస్తుతం ఉన్న ఒంటిమిట్ట చెరువు మత్స్య సంఘంలో చేపల వేటకు అనుమతులు ఇచ్చి వారి జీవనోపాధికి తోడ్పడాలని మత్స్యశాఖ అధికారులను ఆయన కోరారు. గత కొన్ని దశాబ్దాలుగా కొన్ని కుటుంబాలు మాత్రమే మత్స్య సంఘంలో అనుమతులు పొంది ఒంటిమిట్ట చెరువులో చేపల పై జీవనోపాధి పొందుతున్నారని, ఈసారి ఉపాధి లేక చేపల వేట చేత వచ్చిన అనుమతులు లేక చేయని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఉన్న మత్స్య సంఘంలో చేపల వేటలో నైపుణ్యం ఉన్నవారి పేర్లను నూతనంగా నమోదు చేసి, అనుమతులు ఇవ్వాలని ఆయన కోరారు. కొన్ని దశాబ్దాలుగా ప్రస్తుతం ఒంటిమిట్ట మత్స్య సంఘంలో ఉన్నవారితో పాటు చేపల వేటలో నైపుణ్య నుండి ఆర్థికంగా వెనుకబడి ఉన్నఒంటిమిట్ట పంచాయతీలోని ఎస్సీ ఎస్టీ బీసీలకు ఆ సంఘంలో జత చేయాలని ఆయన మచ్చ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

### - 30 మంది కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె అండ్ లయన్స్ క్లబ్ ఆఫ్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బి.కొత్తకోట పట్టణంలోని బి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి జోన్ చైర్?పర్సన్ లయన్ కె.మోహన్ రెడ్డి,లయన్ జి. గౌతమ్ రెడ్డి,ఎల్?సి హార్సిలీహిల్స్ అధ్యక్షులు,పి.ఎం తనయ శేఖర్ రెడ్డి,లయన్ రామచంద్ర రెడ్డి,లయన్ శ్రావణ్ రెడ్డి,బొమ్మసాని నవీన్,దివాకర్,నవాజ్ బాషా పాల్గొన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంప్?కు 100 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు.కంటి వైద్య పరీక్షల అనంతరం 30 మందిని ఉచిత కాటరాక్ట్ (ముత్యబిందు) శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు.అలాగే జనరల్ వైద్యం,కిడ్నీ,ఆర్థోపెడిక్,డెంటల్ తదితర విభాగాలకు చెందిన నిపుణ వైద్యులు సేవలందించారు.పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచిత మందులు కూడా పంపిణీ చేయబడాయి.ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులకు,సేవాభావంతో సహకరించిన వాలంటీర్లకు,దాతలకు మరియు పాల్గొన్న ప్రజలందరికీ లయన్స్ క్లబ్ నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చట్టాలపై జనవరి 30 నుండి ప్రచారం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు తెలిపారు.ఆదివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రమాదకరమైన విబిజి ఆర్ఎఎంజి,విద్యుత్ చట్టాల సవరణ,లేబర్ కోడ్లు,సీడ్ బిల్లు,మినీ అణు విద్యుత్?ప్లాంటు బిల్లులను ఒకేసారి తీసుకువస్తోందని చెప్పారు.ప్రజలు తేరుకునేలోపే వీటిని అమలులోకి తీసుకువస్తోందన్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీచట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేస్తామని,రెండోతేదీ వరకూ సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పిస్తామని,ఐదోతేదీ వరకూ విస్తృత ప్రచారం చేసి 5న అన్ని మండల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.విబిజీ ఆర్ఎఎం జీతో ప్రజలకు తీవ్ర హాని జరుగుతుందని,కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు నిధులిచ్చుకునే విధంగా చట్టంలో మార్పులు చేర్పులు చేసిందని,పనిదినాల్లోనూ కోత పెట్టిందని విమర్శించారు.ఆ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రాలు అప్పుల పాలవుతాయని,దేశంలో సామాజికన్యాయం పూర్తిగా దెబ్బతిని,దళితులు,పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.ఇటీవల చేసిన కొన్ని సవరణలతో కూలీలకు పనికల్పించడం కష్టమై,పథకం నిర్వీర్యమవుతుందన్నారు.కూలీల అవసరాల మేరకు కాకుండా కేంద్రానికి తోచిన సమయంలో పని ఇచ్చే విధంగా సవరణ పెట్టారని,దీనివల్ల పని కల్పించడం కష్టమవుతుందని తెలిపారు.విద్యుత్ చట్టానికి సవరణలు చేయడం ద్వారా పేదలకు అందే క్రాస్ సబ్సిడీ రద్దవుతుందని పేర్కొన్నారు.రెగ్యులేటరీ కమిషన్ హక్కులను కూడా కేంద్రం లాగేసుకుంటుందని,పేదలపై మోయలేని భారం పడుతుందని తెలిపారు.వీటితోపాటు ఆసుపత్రులు,విద్యా సంస్థలకు ఇచ్చే సబ్సిడీని ఎత్తేస్తారని పేర్కొన్నారు.ఏప్రిల్ ఒకటో తేదీ నుండి లేబర్కోడ్లు అమల్లోకి వస్తాయని చెబుతున్నారని,దీనివల్ల కార్మికులు కనీస హక్కులతోపాటు సమ్మె హక్కును కోల్పోతారని,ఎనిమిది గంటల పనివిధానం రద్దవుతుందని తెలిపారు.యూనియన్ల కోసం కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులన్నీ నిర్వీర్యం అవుతాయని తెలిపారు.సీడ్ బిల్లు వల్ల మోన్ శాంటో,కార్గిల్ వంటి సంస్థలకు లాభాలు వస్తాయని,వ్యవసాయం దెబ్బతినిపోతుందని హెచ్చరించారు.ఇటువంటి చట్టాలను అత్యంత వేగంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెస్తోందని,వీటిని సిపిఎం వ్యతిరేకిస్తున్నదని,ప్రజలను చైతన్యం చేసేందుకు పెద్దఎత్తున ప్రచారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ,ప్రభాకర్ రెడ్డి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుంటమడుగు సుధాకర్ రాజుకు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : వైయస్సార్సీపి మాజీ టూరిజం డైరెక్టర్,, మండల కన్వినరేర్, కీర్తిశేషులు గుంటిమడుగు సుధాకర్ రాజు సంవత్సరికం సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి పార్టీకి ఆయన చేసిన సేవలను నెమరు వేసుకుంటూ కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చిన లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డ కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్డ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు .ఈ కార్యక్రమంలో కొండూరు సుదర్శన్ రాజు, కొరముట్ల శేఖర్, డివి రమణ, సిద్దయ్య, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ 16వ ఓటర్ల దినోత్సవం




కలికిరి మేజర్ న్యూస్ :- కలికిరి మండల కేంద్రం లో ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ హరికుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్లకు దుస్సాలువలతో సన్మానం నిర్వహించారు. అనంతరం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేపట్టి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్ళి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు, అధికారులు మానవహారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న ఏర్పడింది. దీనికి గుర్తుగా 2011 నుండి ప్రతి ఏటా జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవం'గా జరుపుకుంటున్నామని, ఓటర్లలో చైతన్యం నింపడం, ముఖ్యంగా యువతను భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు రెవిన్యూ అధికారులు , ఏఎస్ఐ నరసింహులు హెడ్ కానిస్టేబుల్ మదనమోహన్ రెడ్డి పలు శాఖలకు సంబంధించిన పలువురు అధికారులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వరదరాజుల స్వామి ఆలయంలో రథసప్తమి



చిట్వేలి మేజర్ న్యూస్ : చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి, ఆలయంలో రథసప్తమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ జీర్ణోద్ధరణ జరిగినప్పటి నుండి ఆలయంలో కైంకర్యాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రాయి పెద్ది సతీష్ శర్మ, మణికంఠ శర్మ, వారి చేతులు మీదుగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రథసప్తమిని పురస్కరించుకుని తెల్లవారుజామునండి వరదరాజుల స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకారం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.

## శాలివాహన సంఘం మండల స్థాయి సమావేశం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వేకోడూరులోని ఎర్రచందనం పార్కు వేదికగా ఆదివారం శాలివాహన సంఘం మండల స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి శాలివాహన సంఘం సభ్యులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. శాలివాహన కులస్తులందరూ ఐక్యంగా ఉండి, తమ సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కుల బాంధవ్యాలను బలోపేతం చేసుకోవడానికి, ఒకరికొకరు అండగా నిలవడానికి ఇటువంటి ఆత్మీయ సమావేశాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. శాలివాహన వృత్తిదారుల సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సమావేశం ముగిసిన అనంతరం, కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ పనులను సైతం పక్కన పెట్టి, సంఘం పిలుపు మేరకు భారీగా తరలివచ్చిన ప్రతి శాలివాహన సభ్యుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి చైతన్యం భవిష్యత్తులో సంఘం ఎదుగుదలకు తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు మరియు యువత పాల్గొన్నారు.

## రథసప్తమి రోజు కోదండ రామస్వామి తిరుమాడ వీధిలో ఊరేగింపు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో బలజ వీధిలో వెలిసియున్నటువటి కోదండరామ స్వామి దేవాలయం నందు రథసప్తమి ఉత్సవంలో భాగంగా ఆలయ చైర్మన్ సుఖవాసి మల్లికార్జున ఆధ్వర్యంలో ఉభయ దాతలు. బత్తల శివదేవ ప్రకాష్ ధర్మపత్ని మంజులమ్మ వారి కుమారుడు నరేంద్ర. పర్యవేక్షణలో సూర్య భగవాన్ రత ఉత్సవం నిర్వహించి అనంతరం వారి స్వగ్రాహం నందు వచ్చిన వారందరికీ కూడా అల్పాహారం ఏర్పాటు చేసి వారి ఇంటిలో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బత్తల వారి కుటుంబీకులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్‌కు నివాళులర్పించాలి



**కడప, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ కార్యక్రమాలలో,విద్యా సంస్థలలో,పాఠశాలలో తప్పనిసరిగా ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటం పెట్టి నివాళి అర్పించాలని ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్, డిఆర్వో లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పటికప్పుడే అన్ని కార్యాలయాలకు,విద్యా సంస్థ లకు మెస్సేజ్ కూడా ఫార్వర్డ్ చేపించడం జరిగింది. దీంతో వారు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి.జ్ఞన ప్రకాశం,ప్రధాన కార్యదర్శి కొమ్మలపాటి దివాకర్ బాబు,జై భీమ్ మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు పల్లెంకొండు సంపత్,తదితరులు పాల్గొనడం జరిగినది

# ప్రజలు వైసీపీని ఛీకొట్టినా ఆపార్టీ నాయకుల తీరు మారలేదు

**- మదనపల్లె అభివృద్ధిపై ఎమ్మెల్యేని ప్రశ్నించే అర్హత వారికి లేదు - ఘాటుగా విమర్శించిన తెలుగు తమ్ముళ్లు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రజలు వైసీపీని ఛీకొట్టినా ఆపార్టీ నాయకుల తీరు మారలేదని,మదనపల్లె అభివృద్ధిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషాను ప్రశ్నించే అర్హత వారికి లేదని తెలుగు తమ్ముళ్లు ఘాటుగా విమర్శించారు. స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం ముఖ్యనేతలు వైసిపి నేతలపై ఘాటుగా విమర్శలు చేశారు. రెండు రోజుల క్రితం వైసీపీ నేతలు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరగలేదని,ఎమ్మెల్యే షాజహాన్ భాషా నిధులు తీసుకురావడంలో వెనుకపడ్డారని విమర్శించడాన్ని తెలుగు తమ్ముళ్లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం శ్రేణులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరదాల చాటున పాలన సాగించి,ప్రజా అవసరాల తెలుసుకోలేక సంక్షేమ పథకాల పేరుతో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి,దౌర్జన్య పాలన చేసిన అప్పటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పార్టీకి చెందిన కొంతమంది నేతలు కూటమి పాలనలో అభివృద్ధి జరగలేదని,ఎమ్మెల్యే షాజహాన్ బాషా పనితీరుని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బాలస్వామి,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్,మైనార్టీ సెల్ నాయకులు ఎస్ఎం రఫీ,ఆర్టీసీ 1,2 డిపోలో ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా),అన్నమయ్య జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు తలారి రాధ,అధికార ప్రతినిధి విజయమ్మ,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,లక్ష్మీదేవి,నాగమణిలు మీడియాతో మాట్లాడుతూ మదనపల్లి జిల్లా రాకుండా అడ్డుకున్న వైసిపి నేతలకు అభివృద్ధిని ప్రశ్నించే అర్హత లేదన్నారు. పోలవరం,అమరావతి నిర్మాణాలను అడ్డుకొని ఏపీకి తీవ్ర నష్టం కలిగించిన వైసీపీ నాయకుల తీరును గట్టిగా తప్పుపట్టారు. మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేసి ఆంధ్రప్రదేశ్ ను రాజధానిలేని రాష్ట్రంగా నడిరోడ్డుపై నిలిపిన వైసిపి నాయకులకు కూటమి పాలనను తప్పుపట్టే అర్హత లేదని విమర్శించారు. మంత్రి పదవుల కోసం మదనపల్లి జిల్లా వాసుల కలను రాయచోటి నేతల కాళ్ల వద్ద పెట్టిన మాజీ మంత్రి,ఎంపీలు మదనపల్లి ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 కోట్ల రూపాయలతో ఇప్పటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాను విమర్శించడం చేతకాని వైసిపి నేతల తీరుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మనిషిగా నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యేని మరోమారు విమర్శిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహదేవ నాయుడు,జంగాల వెంకటరమణ,రాయచోటి శశికుమార్,రామిశెట్టి కృష్ణ (కమలామద్రి),జాఫరున్నిసా, శ్రీరాములు,జయరాం యాదవ్, నౌషాద్, ఇక్బాల్, రాటకొండ భారతి,దుబ్బిగాళ్ల భాస్కర్,గౌస్ అజామ్,వేమయ్య,ఖాసీం మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి,రాటకొండ మధుబాబు,నిమ్మనపల్లి సాజిద్,పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహ్లాదకర వాతావరణంలో శిల్పారామంలో సాంస్కృతిక కళాప్రదర్శనలు






**కడప రిమ్స్ మేజర్ న్యూస్:** ఆహ్లాదకరమైన వాతావరణం, చల్లని గాలి వేళలో పాలకొండల సమీపంలో ఉన్న మన కడప శిల్పారామంలో సాంస్కృతిక కళావేదికపై అద్భుతమైన నృత్య ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, అలాగే సినీ నృత్యాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ప్రదర్శనలో "రామ్మా చిలకమ్మా రామ్మా చిలకమ్మా", "రాను బొంబాయికి రాను", "గొబ్బియాలో గొబ్బియాలో" వంటి పాటలకు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల నృత్యాలు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లను అందుకున్నాయి. ఈ కార్యక్రమం శిల్పారామం ఇన్‌చార్జ్ పరిపాలన అధికారి పర్యవేక్షణలో క్రమబద్ధంగా నిర్వహించబడింది. సాంస్కృతిక కార్యక్రమాలు శిల్పారామం ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపాయి.

# పర్యాటక పోస్టర్ల ఆవిష్కరణ




**కడప టౌన్, మేజర్ న్యూస్:-** కడప జిల్లా పర్యాటక జిల్లా అని, మన కడప జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని జెకె జనం కోసం సేవా క్రీడా విద్య సంస్కృతిగా అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షులు జెకె ఖాదర్బాషా అన్నారు. జనవరి 25న జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా కడప నగరంలో ఉన్న పెద్ద దర్గా,దేవుని కడప,మరియాపురం చర్చి ఛాయచిత్రాలతో తయారుచేసిన పోస్టర్లను పర్యాటక అభిమానులతో ఖాదర్బాషా విడుదల చేయడం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రయాటక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. దీనికి నిదర్శనం ఇటీవల జరిగిన గండికోట ఉత్సవాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీముల్లా,పర్యాటక అభిమానులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కడప టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్ర ,కర్ణాటక సబ్-జోన్ అదనపు ఇన్‌చార్జ్ రాజయోగిని గీతా దీదీ ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కడప ఓం శాంతి నగర్ సేవాకేంద్రం నందు ఆదివారం శ్రీ శ్రీనివాస హాస్పిటల్, కడప వారి సహకారంతో నిర్వహించిన "ఉచిత మెగా వైద్య శిబిరం" విజయవంతమైంది.రాజయోగిని గీతా దీదీ,ప్రముఖ గుండె జబ్బుల నిపుణురాలు డా. అంపాబత్తిని గౌరి, ప్రముఖ యురాలజిస్ట్ బైన శ్రీనివాసరావు,బి.కె.ఈశ్వరి అక్కయ్య,బి.కె.ప్రదీప అక్కయ్య లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా గీత దీదీ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం తో పాటు శారీరక ఆరోగ్యం కూడా చాలా అవసరం అని తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సహకారం అందించిన శ్రీ శ్రీనివాస హాస్పిటల్ డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో బి. పి. షుగర్,ఈసీజీ వైద్య పరీక్షలు ఉచితంగా చేశారు, ఉచితంగా ఓ. పి. చూసి, మందులు ఉచితంగా అందజేశారు. రాజయోగిని బి. కె. గీత దీదీ డాక్టర్లు కు ఈశ్వరీయ కానుకలను అందజేశారు. ఈ అవకాశాన్ని దాదాపు 150 మంది ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ సునీల్, హెచ్.ఆర్ మేనేజర్ మగ్దూం షామీర్, మెడికల్ స్టోర్ ఇంఛార్జ్ బైన లీలా కృష్ణ,రేణు, శ్రావణి,కుమారి,కరిష్మా తదితరులు పాల్గొన్నారు

## ఎం సి సి గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలు



వీఎన్‌పల్లె, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణం లోని ఎం సి సి గణేష్ రాయల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి హార్డ్ టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 9వ తేదీ నుంచి ప్రారంభమైంది. టోర్నమెంట్కు జిల్లాస్థాయిలో మొత్తం 42జట్లు పాల్గొనగా మైదుకూరు డ్రింకర్స్ 11, ప్రొద్దుటూరు మెక్షిత్ 11. ఫైనల్ కు చేరాయి. ఆదివారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్టు తలపడగా మెక్షిత్ 11 విజేతగా నిలిచింది. మైదుకూరు డ్రింకర్స్ 11 రన్నర్ అఫ్ గా నిలిచింది.మొదటి బహుమతి సూరి శెట్టి ప్రసాద్ గుప్తా అందచేశారు, రెండో బహుమతి మూలే భరత్ రెడ్డి, మూడో బహుమతి కామనూరు శ్రీనివాసులు, నాలుగో బహుమతి భూమిరెడ్డి రమణ, ట్రోఫీస్ స్పోర్ట్స్ పాశం మారుతీ, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఏ సిరీస్ కె. పి శంకర్ అందజేశారు. కార్యక్రమంలో ఎం సి సి సీనియర్ ప్లేయర్స్ చొక్కం సునీల్, భూమిరెడ్డి నారాయణ,డాక్టర్ సీతా జస్వంత్ , భాష, సాదక్, గోవింద్ రాయల్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడితో మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి భేటీ



వీఎన్‌పల్లె, మేజర్ న్యూస్ : కమలాపురంరాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్?ను మర్యాదపూర్వకంగా కలవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.ఈ భేటీ సాధారణ మర్యాదపూర్వక సమావేశంగా కనిపించినా, అంతర్లీనంగా మాత్రం కమలాపురం నియోజకవర్గ రాజకీయాల్లో పెద్ద మార్పులకు ఇది సంకేతమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇటీవల వీరశివారెడ్డి చేసిన వ్యాఖ్యలు, కమలాపురం రాజకీయంలో 'చర్చనీయాంశంగా' మారబోతోందన్న సంకేతాలను స్పష్టంగా ఇస్తున్నాయి. ఈ సమావేశంలో కమలాపురం రాజకీయ పరిస్థితులు, స్థానిక నాయకత్వ సమీకరణలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై చర్చ జరిగినట్లు సమాచారం. వీరశివారెడ్డి వెంట జిల్లా బీజేపీ ముఖ్య నేతలు ఉండటం, ఈ భేటీకి మరింత రాజకీయ బలం చేకూర్చింది. ఒకప్పుడు నిశ్శబ్దంగా ఉన్న కమలాపురం రాజకీయాలు, ఇప్పుడు రాష్ట్ర స్థాయి నాయకత్వ చర్చల్లోకి రావడం విశేషం. ఈ పరిణామం బీజేపీకి కొత్త అవకాశాల కనిపిస్తుంది. ఈ భేటీలో సుమారు గంటపాటు ఏకాంతంగా కడప జిల్లా రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం అయితేరాజకీయాల నుంచి తాను ఇంకా తప్పుకోలేదని త్వరలో ప్రజలతో మమేకమై అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు సర్వ శక్తులు ఒడ్డుతానని మాజీ ఎమ్మెల్యే వీరశివ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాల ముందు భారత్ ను గర్వంగా నిలబెడుతున్నారని కొనియాడారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

### ప్రాక్టికల్స్ పేరుతో దందా - ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్




వీఎన్‌పల్లె, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న కార్పొరేట్ ప్రవేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించాలని కోరుతూ ఆదివారం నాడు రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ - ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 27 తేదీ నుండి అన్ని జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభం నేపథ్యంలో కడప జిల్లా ప్రాంతాలలో ఉన్న కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు మార్కులు అధికంగా వేస్తామని చెప్పి ఒక్కో విద్యార్థులు దగ్గర ఎటువంటి రసీదులు ఇవ్వకుండా 2500 రూపాయలు నుంచి 3000 వేలు వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కావున కార్పొరేట్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. తనిఖీలు చేసిన అనంతరం విద్యార్థులు ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేసింది తిరిగి విద్యార్థులకు వెనక్కు ఇప్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య, కడప నగర అధ్యక్షుడు గురు మోహన్, రాఘవ, కిరణ్, చత్రపతి తదితరులు పాల్గొన్నారు.

# దేవుని కడప బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం



కడప మేజర్ న్యూస్ : దేవుని కడప బ్రహోత్సవములలో రథసప్తమి సందర్భంగా 19వ సారి కడప నగర పాలక సంస్థ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్ఓ లు కన్నయ్య, రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ కె వీరయ్య, డిఈ శ్రీనివాసులు, ఆర్ఐ, సీసీ విశ్వనాథ రెడ్డి, ఎ ఆధ్వర్యం లో దేవునికడప పద్మావతి కళ్యాణ మండపం నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20 వ డివిజన్ ఇంచార్జ్ శ్రీ రంజన్ రెడ్డి టెంకాయలు కొట్టి నైవేద్యం పెట్టి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ మాట్లాడుతూ అందరికీ రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రథసప్తమి సందర్భంగా మా మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున దాదాపుగా 18 సంవత్సరాల నుంచి దిగ్విజయంగా ఇక్కడ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు. 19 ఓసారి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందదాయకం ఈ బ్రహ్మోత్సవాలలో వేలాదిమందికి అసోసియేషన్ తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్పగా వర్ధిల్లుతున్నాము. ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొనే ప్రతి కుటుంబానికి అష్టైశ్వర్యాలు కల్పించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అలాగే, ఈ బ్రహ్మోత్సవాల నిర్వహణలో కడప నగర పాలక సంస్థ పారిశుధ్య అధికారులు, కార్మికులు, పోలీస్ శాఖ అధికారులు అందించిన సహకారాన్ని మేయర్ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, అందరికీ దేవుని ఆశీస్సులు ఉండాలని కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు విలువైన ఆయుధం-- అమ్ముకోవడం అమాయకత్వం : తాహసిల్దార్ శివరాం రెడ్డి




వీఎన్‌పల్లె, మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రెవిన్యూ ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ శివరామిరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడే వజ్రాయుధం ఓటు హక్కు ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓటు హక్కును భారంగా కాకుండా నవ సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని ఓటు హక్కు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించినట్లేనని రండి ఓటరుగా నమోదు చేసుకుందాం ఆదర్శవంతమైనప్రజాస్వామ్యాన్ని తీర్చిదిద్దుదామంటూ మీ ఓటు మీ భద్రత మీ బాధ్యత మీ హక్కు మీ వాక్కు మీ ఓటు అవినీతిపై వేటు అభివృద్ధికి చేటువని మీ ఓటు చూపుడు వేలుతో తలరాతలు మార్చవచ్చని ఓటు హక్కును పొందడం ప్రతి పౌరుడు బాధ్యతని ప్రజాస్వామ్యానికి పునాది అని భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు ప్రజాస్వామ్యం వ్యవస్థకు ఊపిరి ఓటమి ప్రజాస్వామ్యాన్ని రచించడంలో మనం భాగస్తులం అవుదామని నేను నా దేశ ప్రజలకు కత్తిని చేతికి ఇవ్వలేదని ఓటు హక్కు ఆయుధంగా ఇచ్చామని పోరాడి రాజులవుతారు ఓటును అమ్ముకొని బానిసలు అవుతారో మన అందరి చేతుల్లోనే ఉందని ఓటు విలువ తెలిసినవారు ఓటుకి వెలకట్టడు ఓటు విలువైన ఆయుధమని అమ్ముకోవడం అమాయకత్వం ఓటు వేయడం మానకూడదు మీ రాజ్యాంగ హక్కు మద్యం మత్తులో తూగవద్దు ఓటు హక్కు అమ్ముకోవద్దు అభ్యర్థులకు మతాలకు కాదు వారి అభిమానులు ముఖ్యం ప్రలోభాలకు లొంగకండి ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టకండినిజాయితీగా ఓటు వేయండి నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోండి నిజాయితీ గలవారు లేకుంటే నోటా మీటా నొక్కండి యువతనిర్మించాల్సింది. ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులు గ్రామ ప్రజలు అందరూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## బయనపల్లె ఎయిడెడ్ స్కూల్ లో 1997-98 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




వీరపునాయుని పల్లె మేజర్‌న్యూస్ : బైనపల్లె వెంకటేశ్వర ఎయిడెడ్ హై స్కూల్?లో 1997--98, 10వ తరగతి బ్యాచ్ గెట్ టు గెదర్ బైనపల్లె వెంకటేశ్వర ఎయిడెడ్ హై స్కూల్?లో 1997--98 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నేడు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థులతో పాటు పూర్వపు ఉపాధ్యాయులు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యా అనుభవాలను, గురువుల పట్ల ఉన్న కృతజ్ఞతలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల జీవితాలను మలిచిన గురువులను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సాఫ్ట్?వేర్ లో స్థిరపడిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి విశేషంగా ఆకర్షణగా నిలిచారు. ఈ సమావేశం ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు మరింత బలపడి, పాఠశాల అభివృద్ధికి సహకరించాలనే సంకల్పం వ్యక్తమైంది. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## గణతంత్ర దినోత్సవం నాడైనా మాంసపు, మద్యం దుకాణాలు మూత పడేనా ?



ఖాజీపేట మేజర్ న్యూస్ : జాతీయ పండుగల సందర్భంగా మద్యం, మాంసం విక్రయాలను నిలిపివేయాలని అధికారుల నుంచి ప్రతీ ఏడాది సూచనలు, ప్రకటనలువెలువడుతున్నప్పటికీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయని ఖాజీపేట మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతి వంటి పవిత్ర జాతీయ దినాల్లో కూడా ఖాజీపేట మండలంలో మద్యం, మాంసం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉన్నప్పటికీ వాటి అమలులో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు.చర్యలు తీసుకోవడం అటుంచితే కనీసం మాంసం దుకాణాల వద్దకు వెళ్లి స్వచ్ఛందంగా బంద్ పాటించాలని హెచ్చరించేందుకు కూడా అధికారులు ముందుకు రావడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఈ ఏడైనా గణతంత్ర దినోత్సవాన్ని గౌరవిస్తూ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారా? లేక ఈసారి కూడా నిబంధనలు గాలికే వదిలేస్తారా? అన్న సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి.

## డిస్ప్యూట్ రిజిస్టర్ల లో ఉన్న భూమిని అవినీతికి పాల్పడి తొలగించారు

**- జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితుడు ఎం సుదర్శన్ రెడ్డి**

**వీఎన్‌పల్లె మేజర్ న్యూస్ :** కడప జిల్లా చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న మలిరెడ్డి సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యుల పెద్దల ఆస్తి చెన్నూరు మండలం చిన్న మాచుపల్లె గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 473 లో 2.09 ఎకరాలు, సర్వే నెంబర్ 434లో 0.72 ఎకరాలు ఉందని కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్కు బాధితుడు వివరించారు. 1958వ సంవత్సరం నుండి మా కుటుంబ పెద్దల ఆస్తిని తన సంతకం లేకుండా , తనకు రావాల్సిన వాటాను ఇవ్వకుండా మా తండ్రి మలిరెడ్డి రామకృష్ణ రెడ్డి చెన్నూరు జాతీయ రహదారి ప్రక్కనే అత్యంత విలువ కలిగిన భూమిని విక్రయించారని తెలిపారు. దీనిపై తాను తనకు రావాల్సిన భాగంలో 40 సెంట్ల భూమికోసం కడప సీనియర్ సివిల్ కోర్టు లో కేసు దాఖలు చేశాను. ఓఎస్ నెంబర్ 433/11 పెండింగ్ ఏఎస్ 56/2024 గా కోర్టులో వాదనలు జరుగుతున్నాయన్నారు. ఈ విషయమై చెన్నూరు తహసిల్దార్ , కడప రూరల్ సబ్ రిజిస్టర్ కు కోర్టు ఉత్తర్వుల పత్రాలను కూడా ఇచ్చామని, చెన్నూరు తహసిల్దార్ 06/02/2022 వ తేదీ నుంచి సదరు పై రెండు సర్వే నెంబర్లలోని మొత్తం 2. 81 ఎకరాల భూమిని డిస్పుట్ ల్యాండ్ లో పెట్టారన్నారు. ఈ విషయమై సమాచార హక్కు చట్టం ద్వారా తాను దరఖాస్తు చేయగా చెన్నూరు తహసిల్దార్ 9/10/ 2025వ తేదీన తనకు ఎండార్స్మెంట్ ఇవ్వడంతో పాటు , తన భూమి ఎక్కడ ఉంది అన్న విషయాన్ని కూడా తెలియజేస్తూ శ్రీనివాస లేఅవుట్ లో ఉందన్న స్కెచ్ను కూడా ఎండార్స్మెంట్ లో ఇచ్చారని తెలిపారు. కోర్టు ఉత్తర్వులు లేకుండా డిస్పుట్ ల్యాండ్ నుంచి తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోండి. ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో నడుస్తోందని, కోర్టు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదని వివరించారు. అయితే 27/ 12/ 2025వ తేదీన కోర్టు పరిధిలో డిస్ప్యూట్ ల్యాండ్ లో ఉన్న పై సర్వే నెంబర్లు భూమిని డిస్పుట్ ల్యాండ్ నుంచి తొలగించారని , ఎవరి ఉత్తర్వుల మేరకు తొలగించారు అన్న విషయాన్ని చెన్నూరు తహసిల్దార్ ని అడుగుగా డిస్పుట్ ల్యాండ్ నుంచి తాము తొలగించలేదని , కడప కలెక్టర్ కార్యాలయంలోనే దీన్ని తొలగించి ఉండవచ్చు అని , ఇది ఎలా సాధ్యమైందో కూడా తమకు తెలియదని చెబుతున్నారని వివరించారు. కోర్టులో కేసు నడుస్తున్న భూమికి సంబంధించి రికార్డులను డిస్ప్యూట్ రిజిస్టర్ నుంచి నుంచి తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని , కోర్టు పరిధిలో ఉన్న



భూములను కొనుగోలు చేసి ప్రజలు ఎవరు నష్టపోకూడదన్న ఉద్దేశంతో తాను తమరి దృష్టికి తీసుకొస్తూ , ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు. కావున కోర్టు పరిధిలో ఉన్న భూములను , కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి , అక్రమ పద్ధతుల్లో డిస్పుట్ ల్యాండ్ నుంచి తొలగించిన నెంబర్లలోని భూమిని తిరిగి డిస్పుట్ ల్యాండ్ లో పెట్టాలని , విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## దివ్య ఔషధం --- వాము ఆకు ఆరోగ్య ప్రయోజనాలు

**వీఎన్‌పల్లె మేజర్‌న్యూస్ :** ఈ మొక్క మీ ఇంట్లో ఉంటే డాక్టర్ అవసరం ఉండదు ఈ మొక్క పల్లెటూర్లలో ప్రతి ఇంటిలో ఉంటుంది. రోగాలకు చెక్కు పెట్టె ఔషధ మొక్క ఈ చిన్న, మొక్క మీ ఇంట్లో ఉండి సరైన పద్ధతిలో ఉపయోగిస్తే సాధారణ ఆరోగ్య సమస్యలకు సహజ నివారణగా ఉపయోగపడుతుంది అని చాలా ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. శ్వాసకోశ సమస్యలకు ఉపశమనం వాము ఆకులు దగ్గు, జలుబు, బ్రాంకైటిస్, జ్వర లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతాయి. వాటి నుంచి రూపొందించిన కషాయాన్ని తాగితే శ్వాసకోశ సౌకర్యం మెరుగవుతుంది.



జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వాము ఆకులు సహజమైన జీర్ణ సహాయకాలు. పొట్టలో వాయువు, అజీర్ణం, బొగ్గు వంటి సమస్యలను తగ్గించడంలో, ఆకలి పెంచడంలో ఉపయోగపడతాయని పౌష్టిక గుణాలు సూచిస్తున్నాయి. సాధారణ జలుబు మరియు దగ్గుకు సహాయం వాము ఆకులలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు దగ్గు, సీజనల్ జలుబు, నాసల్ బ్లాకేజ్ వంటి సమస్యలు కొంత వరకు ఉపశమనం కల్పిస్తాయి,కానీ ఇది పూర్తిగా వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. బరువు నిర్వహణకు సహాయం

వాము ఆకులు కొంతవరకు శరీరమెటాబాలిజాన్ని సపోర్ట్ చేయడంలో సహాయపడతాయని కూడా టరేడిషనల్ ఆరోగ్య వనరులు పేర్కొంటున్నాయి.

నోటికి మంచిదివాము ఆకులు యాంటీబ్యాక్టీరియల్ లక్షణాలు కలిగి ఉంటాయి, ఇవి నోట్లో బ్యాక్టీరియా వృద్ధిని తగ్గించి చెత్త శ్వాసను తగ్గించడంలో సహాయపడుతాయి. ముఖ్యమైన గమనిక ఈ ప్రయోజనాలు చాలా భాగం సాంప్రదాయ ఆస్పత్రి ఆచారాలపై ఆధార పడుతున్నాయి మరియు శాస్త్రీయ ప్రమాణాలతో పూర్తిగా నిరూపితంగా ఉండకపోవచ్చు. దీన్ని ఒక సహజ, సంపూర్ణ వైద్య చికిత్సగా కాకుండా సాధారణ ఆరోగ్య సహాయం (హోమ్ రెమెడీ)గా మాత్రమే పరిగణించండి. అవసరమైతే ప్రొఫెషనల్ వైద్య సూచనను అనుసరించండి. వీటి సారాంశం:- వాము ఆకు (అజ్వాయిన్ లీవ్స్) వైద్య గుణాలతో కూడిన సంప్రదాయ ఆరోగ్య మొక్కగా ఉంది --- ఇది దగ్గు, జలుబు, జీర్ణక్రమం వంటి చిన్న ఆరోగ్య సమస్యలకు సహజ సహాయంగా ఉపయోగపడుతుంది, కానీ తీవ్రమైన శరీర సమస్యలు ఉంటే వైద్య పర్యవేక్షణ అవసరం అని పల్లె ప్రజలు అంటూ ఉంటారు.

## గండికోట సాంస్కృతిక మహోత్సవాల్లో గోగు లక్ష్మీ భరత్‌కు సత్కారం

ఖాజీపేట మేజర్ న్యూస్ : కడప నగరంలోని సి.పీ. బ్రౌన్ లైబ్రరీలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత ,సాంస్కృతిక సమితి సౌజన్యంతో, తెలుగు కళావేదిక ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక మహోత్సవాల సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగు లక్ష్మీ భరత్ సమాజ సేవా కార్యక్రమాల్లో చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని వక్తలు ప్రశంసించారు. ఈ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జయరాం రెడ్డి గారు, డాక్టర్ విశ్వనాథ్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, కళల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక రంగ ప్రముఖులు, కళాకారులు, సాహిత్యవేత్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# కలసపాడులో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం




**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడమైనది ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మోహన రాజు, విఆర్వోలు, బిఎల్వోస్, ఓటర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు

# బద్వేల్ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమం

## ముఖ్య అతిథులుగా బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి పద్మశ్రీ





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు 16వ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాన్ని ఆదివారంరెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు ఓటర్ నమోదు అధికారి ఏ.చంద్రమోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి వి.జె.పద్మశ్రీ పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గపరిధిలో ఉన్న మండలాల తహసిల్దార్లు, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్,బద్వేల్, ఎలక్షన్ ఆపరేటర్లు, ఎలక్షన్ సూపర్వైజర్లు, బూతు లెవెల్ అధికారులు కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల విధులకు సంబంధించి ప్రతిభ కనబరిచిన బూత్ లెవెల్ అధికారులు, ఎలక్షన్ ఆపరేటర్లు, ఎలక్షన్ సూపర్వైజర్లు మరియు తాసిల్దారులకు గౌరవ జడ్జి గారి ద్వారా మరియు గౌరవ ఆర్డీవో గారి ద్వారా మెమొంటోలు మరియు మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది.

# యువ కవి షేక్ హాజీ గౌస్‌కు ఘన సత్కారం



**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని సి.పి. బ్రౌన్ గ్రంథాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన 'గండికోట సాంస్కృతిక మహోత్సవం'లో ఖాజీపేటకు చెందిన యువ కవి షేక్ హాజీ గౌస్?ను ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సాంస్కృతిక సమితి మరియు తెలుగు కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో హాజీ గౌస్ 'గండికోట' విశిష్టతపై చదివిన వ్యాసం అందరినీ అలరించింది. ఈ సందర్భంగా తెలుగు కళావేదిక అధ్యక్షురాలు కోడూరి సుమన శ్రీ, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింక సుబ్రహ్మణ్యం మరియు పి.టి.జి.వి. రంగాచార్యులు చేతుల మీదుగా ఆయనకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కవులు మరియు కళాకారులు పాల్గొని యువ కవిని అభినందించారు..

# గండికోట సాంస్కృతిక మహోత్సవాల్లో గోగు లక్ష్మీ భరత్‌కు సత్కారం



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని సి.పీ. బ్రౌన్ లైబ్రరీలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సౌజన్యంతో, తెలుగు కళావేదిక ఆధ్వర్యంలో గండికోట సాంస్కృతిక మహోత్సవాల సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోగు లక్ష్మీ భరత్ సమాజ సేవా కార్యక్రమాల్లో చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని వక్తలు ప్రశంసించారు. ఈ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జయరాం రెడ్డి గారు, డాక్టర్ విశ్వనాథ్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, కళల పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక రంగ ప్రముఖులు, కళాకారులు, సాహిత్యవేత్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విలువైన ఓటుహక్కు సద్వినియోగం మన బాధ్యత !

**యువ ఓటర్లకు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా సందేశం - ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు**

**ఆకట్టుకున్న ఓటరు దినోత్సవ భారీ ర్యాలీ**

**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటుహక్కును వినియోగించుకోవడం పౌరులుగా మన బాధ్యత అని.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చుకోవాలని జిల్లా జేసీ డా. నిధి మీనా పిలుపునిచ్చారు. ఆదివారం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ సభాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జేసీ డా. నిధి మీనా తోపాటు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా జేసీ మాట్లాడుతూ.. 1950 సంవత్సరం 25వ తేదీన భారత ఎన్నికల సంఘం (సీఈసీ) ఏర్పడిన నాటి నుండి.. ప్రతి ఏడాది జనవరి 25న వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం 2011 జనవరి 25వ తేదీ నుండి.. భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆనవాయితీగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటును యావత్ భారతావనికి స్ఫురణకు తెచ్చేలా, ఓటు హక్కు విలువను చాటి చెప్పేలా ఈ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, వోటింగ్ నమోదు సులభతరం చేయడమే ఈ జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును పొంది, బాధ్యతగా.. ఓటుహక్కుని వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా.. అమూల్యమైన, విలువైన ఓటుహక్కును సద్వినియోగించుకుని.. ప్రజాస్వామ్య దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకోవాలని ఆమె సందేశం ఇచ్చారు. జిల్లాలో ప్రస్తుతం 18,92,995 మంది ఓటర్లు ఉన్నారని.. వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడంతో పాటు.. తమ బాధ్యతగా భవించాలన్నారు. అర్హత ఉన్న వారంతా ఖచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా.. పటిష్టమైన నాయకున్ని ఎన్నుకున్న వారవుతారన్నారు. తద్వారా సమాజానికి ఉపయోగపడే నాయకుల పరిపాలన అందుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 100 % ఓటింగ్ నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జేసీ ఓటర్లను కోరారు. కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ... ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించినప్పుడే మంచి నాయకులు ఎన్నికై దేశ అభివృద్ధికి దోహదపడిన వారవుతారని తెలిపారు. అనంతరం.. కార్యక్రమానికి హాజరయిన వారు.




"భారతదేశ పౌరులమయిన మేము విశ్వాసంతో.. మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయిత నిష్పక్షపాత ఎన్నికల ప్రాబవాన్ని నిలబెడుతామని.. మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి తేడాలు లేకుండా.. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా.. ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తాం.." అని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలో కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన పలువురు యువతీ యువకులకు.. జిల్లా జేసీ, తదితర ముఖ్య అతిధులు నూతన ఈ-ఎపిక్ కార్డులను అందజేసీ వారిని అభినందించారు. అలాగే.. పలువురు సీనియర్ ఓటర్లను ముఖ్య అతిధులు శాలువతో సత్కరించారు. కార్యక్రమానికి ముందుగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని... జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముద్ర డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, బీఎల్ఓలు, జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ర్యాలీ:** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ లో ర్యాలీని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లలో అవగాహనను పెంచే ప్లకార్డులు, నినాదాలు చేయడం జరిగింది. కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచ్చంద సంస్థల ప్రతినిధులు, సీనియర్ ఓటర్లు, యువ ఓటర్లయిన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దిబ్బల జయమ్మ గారి బౌతికాయానికి నివాళులు అర్పించిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు

**చక్రాయపేట, మేజర్‌న్యూస్ :** చిన్న మండేంమండలంకొత్తపల్లె హరిజనవాడ, మల్లూరు ఆదివారం రోజు రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం మల్లూరు కొత్తపల్లె హరిజనవాడ లో దిబ్బల ఆంజనేయులు తల్లి దిబ్బల జయమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి బౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

